కర్నూలు | నంద్యాల వార్త



5 సెప్టెంబర్ , 2022 సోమవారం పేజీలు 4

నిమజ్జనానికి తరలిన గణనాథులు..

కౌతాళం, సెప్టెంబర్04, ప్రభాతవార్త ; మండలంలోని వల్లూరు, నదిచాగి, హాల్వి, బదినేహాల్, కుంటనహాల్ తదితర గ్రామాల్లో ఆదివారం గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఐదు రోజులపాటు గణనాథులకు విశేష పూజలు నిర్వహించారు. భక్తులు పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఆయా గణేష్ మండపాల వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 1 గంట నుంచి నిమజ్జన కార్యక్రమాలను చేపట్టారు. గణనాథులను ట్రాక్టర్లు, ఆటోలు తదితర వాహనాల్లో దగ్గరలోని చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేసేందుకు తరలించారు. యువకులు, పెద్దలు ఒకరిపైఒకరు రంగులు చల్లుకుంటూ డ్యాన్సులు చేస్తూ ఆనందత్సోవాల మధ్య గడిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా

పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీనివాసులు, ఎన్.టి.బసవరాజ, బ్రహ్మయ్య, శరణగౌడ, రేణప్ప, దేవప్ప, తలారి రేణప్ప, మునిగేరి బసవరాజు, గోపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉండ్రాళ్లయ్యా.. ఉంటామయ్యా

- గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

ఓర్వకల్లు, సెప్టెంబర్-4, ప్రభాతవార్త : ఆది దేవుడు,ఏకదంతుడు,పార్వతి తనుయుడు..వినాయకుడు వివిధ రుపాలలో మండలంలోని వివిధ గ్రామలలో కొలువై ఐదు రోజులుగా విశేష పూజలు అందుకోని ఆదివారం గంగమ్మ ఒడికి చేరాడు.హుసేనాపురం, ఓర్వకల్లు, బ్రహణపల్లె, తదితర గ్రామలలో కొలువైనా వినాయకునికి భక్తులు ఐదు రోజులగా విశేష పూజలు నిర్వహించారు,వినాయకుడుని గంగమ్మఒడొ చేర్చేందుకు నిర్వహకులు ట్రాక్టర్లు, వివిధవాహనాలను అందంగా అలంకరించి అందులో వినాయకుడిని ఉంచి భాజా భజంత్రీలు, భాణా సంచాలు, యువకులు, చిన్నారుల నృత్యాలతో తఊరెగించి అనంతరం నిమజ్జనం చేశారు.వివిధ మండపాల దగ్గర నిర్వాహకులు భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఊరింగిపు సమయంలో,నిమజ్జనం కాలువ దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సి.మల్లికార్జున భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

- భక్తజనుల మధ్య కనువిందుగా కొనసాగిన నిమజ్జనోత్సవం

- నిమజ్జనోత్సవాన్ని బుల్లెట్ బైకుపై సందర్శిస్తూ పరిశీలించిన జిల్లా ఎస్పీ

లంబోదరుడి నిమజ్జనోత్సవం భక్త జనుల మధ్య కన్నులవిందుగా జరిగిది. భక్త జనుల జైకారాలు, ఆనందోత్సవాల మధ్య కొన్ని గణనాథులు ఉదయం 10 గంటలకు ప్రారంభమైన నిమజ్జనోత్సవం అర్ధరాత్రి అయినా కూడా పూర్తి కాలేదు. తెల్లవారుజాము వరకు నిమజ్జనోత్సవం కొనసాగింది.

ఆదోనిటౌన్, ప్రభాతవార్త:

ఉత్సవాలను ప్రశాంతంగా.. జరుపుకోవడం హర్షణీయం

నందికొట్కూరు,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త: గత 40 ఏళ్ళుగా పట్టణంలో వినాయ చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవడం హర్షణీయమని నంద్యాల పార్లమెంట్ టి.డి.పి.అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో జరుగుతున్న నిమజ్జన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఆయన ఊరేగింపుగా వెళుతున్న వినాయక విగ్రహాల ఏర్పాటు దారులకు మోమోంట్‌లు అందజేసి, నిమజ్జనం చేసే ప్రాంతంలో చాల జాగ్రత్తలు తీసుకొని సకాలంలో ముగించాలన్నారు.. అనంతరం ఉత్సవ కమిటీ నాయకులు గౌరు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజి యం.పి.పి.వీరంప్రసాద్‌రెడ్డి, మాజి మార్కెట్‌యార్డు చైర్మన్ గుండం రమణారెడ్డి, టి.డి.పి. నాయకులు కాతా రమేష్‌రెడ్డి, టి.డి.పి. అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, కడియం వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ నిర్వాహాకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి..

- గ్రామ,వార్డు సచివాలయాల్లో అత్యధిక పౌర సేవలు..
- అక్టోబర్ చివరి నాటికి 100 శాతం సచివాలయాలు పూర్తి చేస్తాం..
- వార్తతో నూతన జడ్పీ సిఈఒ గాదె నాసర రెడ్డి ముఖాముఖి..

2లో

ప్రజలకు గ్రామాల్లోనే అత్యధిక పౌర సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు తన వంతుగా జిల్లా అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పని చేస్తానని ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య పరిపాలనా అధికారి (జడ్పీ సిఈఒ) గాదె నాసరరెడ్డి తెలిపారు. తన పరిధిలోని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి జడ్పీ సమావేశాల ద్వారా ప్రజా ప్రతినిధులు తమ దృష్టికి తెచ్చే ప్రజా సమస్యలను మండల పరిషత్ అధికారులను సమన్వయం చేస్తూ పరిష్కరిస్తానన్నారు. దాదాపు 20 సంవత్సరాలు ప్రకాశం జిల్లాలోని వివిధ మండలాల్లో ఎంపిడిఒగా ఎంతో మందికి ప్రజా సేవలు అందించి ఇటీవల ఉమ్మడి కర్నూలుజడ్పీ నూతన సిఈఒగా బాధ్యతలు చేపట్టారు.తనవిధి నిర్వహణ లో ఎలాంటి రిమార్కు లేకుండా ప్రమో షన్‌పై కర్నూలుజిల్లా పరిషత్ సిఈఒ ఇక్కడికి రావడం ఆనందంగా ఉందన్నారు. సిఈఒగా తాను మరింత బాధ్యతగా జిల్లా అభివృద్ధికి పని చేస్తానంటారు జి.నాసరరెడ్డి. ఈ సందర్భంగా తన బాల్యం.. విద్యాభ్యాసం, ఉద్యోగ ప్రసానంను వార్త ప్రతినిధితో ముఖాముఖిగా పంచుకు న్నారు...

కర్నూలు జిల్లా పరిషత్, ప్రభాతవార్త :

కలెక్టరేట్ ఆఫీసులో పరిపాలన.. గణపతికి విడ్కోలు

- ట్యాంకుబండ్ తరహాలో చెరువుకట్ట వద్ద నంది విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

- ఎమ్మెల్యే శిల్పా, జిల్లా కలెక్టర్

నంద్యాల, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లో కొలువైన పరిపాలన గణపతికి జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ప్రజలందరికి విఘ్నేశ్వరుడి ఆశీస్సులు కలగాలని నూతనంగా ఏర్పడిన జిల్లా రాష్ట్రంలో మొదటిస్థానాన్ని అందుకోవాలని ట్యాంకుబండ్ తరహాలో చెరువుకట్ట వద్ద నంది విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలో గణేష్ నిమజ్జనోత్సవంలో భాగంగా స్థానిక చిన్నచెరువులో తొలుత కలెక్టరేట్ పరిపాలన గణపతిని నిమజ్జనం చేయనున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఘనంగా విడ్కోలు పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా సాంప్రదాయ రీతిలో ప్రత్యేక పూజలు

2లో

జీవన దిక్సూచి..

- విద్యాబుద్ధుల వారధి.. గురువు సారథి..
- గురువే తరతరాలకి ఆదర్శం..
- పిల్లల భవిష్యతును తీర్చి దిద్దడమే 'గురు'తర బాధ్యత
- గురువులకే ఆదర్శ సుమమల్లి.. సర్వేపల్లి..
- నేడు గురుపూజోత్సవం..(టీచర్సు డే)

2లో

"అజ్ఞానాన్ని తరిమికొట్టి మనలో విజ్ఞానాన్ని నింపే మహోన్నతుడు గురువు.. అక్షరాలకు అనుభవాలను జోడించి.. జీవిత పాఠాలు నేర్పించి.. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దే మార్గదర్శకులు ఉపాధ్యాయులు.. తల్లిదండ్రుల తరువాత దైవ సమానుడిగా మనం కొలిచేది కేవలం గురువే.. విద్యా దాత.. ప్రగతి ప్రధాత గురువు.. అజ్ఞాన చీకటి నుంచి జ్ఞాన వెలుగు.. భయం నుంచి ధైర్యం..ఓటమి నుంచి గెలుపుకు తీసుకెళ్లేది గురువు.. నాటి తరం నుంచి నేటి తరం వరకు అందరికి గురువే మార్గదర్శకుడు.. తల్లిదండ్రులు జన్మనిస్తే పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేది వారి ప్రవర్తనను రూపుదిద్దేది ఉపాధ్యాయులే.. భావి భారత పౌరులను తీర్చిదిద్దేది కూడా గురువులే.. ఆ బాధ్యతకు ఎంతో గౌరవాన్ని తీసుకొచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని గురుపూజోత్సవంగా నేడు జరుపుకుంటున్నాం"..

కోసిగి, ప్రభాతవార్త :

రేపటి తరాన్ని ఆదర్శ పౌరులుగా తీర్చి దిద్దడంలో కీలక పాత్ర వహించే గురువులే అసలైన జాతి నిర్మాతలు.. అలాంటి జాతి నిర్మాతల్లో గురువులకే మహా గురువైన ఆదర్శ సుమమల్లి..సర్వేపల్లి.. మనం ఎప్పటికి పూర్తిగా తెలుసుకోలేని మహోన్నత వ్యక్తి, అక్షరానికే అతను ఓ శక్తి.. తత్వవేత్తగా, ఆచార్యులుగా, పరిపాలన నిర్థికుడుగా భారతదేశం ఎన్నటికి మరచిపోలేని, మరవకూడని విజ్ఞాన కల్పవల్లి..మన సర్వేపల్లి రాధాకృష్ణన్.. ఈలాంటి వ్యక్తిని గురించి తెలుసుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యం"..

మద్రాసు రాష్ట్రంలోని తిరుత్తణిలో 1888 సెప్టెంబరు 5వ తేదిన రాధాకృష్ణన్ జన్మించారు. తండ్రి వీరసామయ్య తహశీల్దారుగా పని చేస్తుండడం వల్ల తొలి విద్యాభ్యాసం తిరుత్తణి, తిరుపతిలలో జరిగింది. తదుపరి రాయవేలూరు, మద్రాసు క్రిస్టియన్ కాలేజిలలో చదివి ఎం.ఏ డిగ్రీ తీసుకున్నారు. తన 18వ ఏటానే శివకామమ్మతో వివాహం అయింది. అయితే 'వివాహం విద్యా వినాశనం' అనే పెద్దల సూక్తిని అటకెక్కించి డిగ్రీ అందుకున్నారు. పెళ్లైన రెండేళ్లకే రాధకృష్ణన్ రాసిన ప్రథమగ్రంథం అచ్చు అయి మార్కెట్టుకు చేరింది. ఆనాటి 20 ఏళ్ల కుర్రాడు రాసిన 'ది ఎథిక్స్ ఆఫ్ వేదాంత అండ్ ఇట్స్ మెటీరియల్ ప్రిసపోజిషన్' ఓ సృజనాత్మక రచనా.. అది మద్రాసు విశ్వవిద్యాలయానికి అతడిచ్చిన ఎం.ఏ సిద్దాంత గ్రంథం. కాలేజి రోజుల్లోనే ఫిలాసఫి (తత్వశాస్త్రం) ప్రధాన విషయంగా చదివి, భారతీయ తాత్విక మహత్వాన్ని ఒంట పట్టించుకున్నారు. 21 సంవత్సరాల వయస్సులోనే మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో ప్రొఫెసర్‌గా అధ్యాపక వృత్తిని మొదలు పెట్టారు. తరువాత మైసూరు యూనివర్సిటిలో తత్వశాస్త్ర అధ్యాపకునిగా పనిచేశారు. పిదప కలకత్త విశ్వవిద్యాలయంలో మానసిక తత్వశాస్త్ర శాఖలకు ఆచార్యులుగా నియమితులయ్యారు. ఆ కాలంలోనే 'హిందూ తత్వశాస్త్రం' అనే మహా గ్రంథాన్ని రచించారు. 1926లో ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయంలో భారతీయ జీవిత ధృక్పథాన్ని గూర్చి ఉపాన్యాసాలిచ్చారు. అమెరికా సైతం రాధాకృష్ణన్ ఉపాన్యాసాలకు ఆకర్షితమై 'పాశ్చాత్యా తత్వశాస్త్ర సమన్వయ వేత' గా ప్రశంసించింది.

రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం..

- ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే

- పార్టీలకు,కులాలకు అతీతంగా పథకాల అమలు

- గ్రామ ప్రజలకు మంచి స్థలంలో ఇళ్ల పట్టాలు ఏర్పాటు చేస్తాం

2లో

అవుకు,సెప్టెంబర్4,ప్రభాతవార్త: అవుకు మండలంలోని రామాపురం గ్రామంలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు చల్లా భగీరథరెడ్డి,బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిలు సంయుక్తంగా ఆదివారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా అమలవుతున్నాయంటూ ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.అలాగే గ్రామంలో సమస్యలు ఏమైనా ఉన్నాయంటూ ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు చల్లా భగీరథరెడ్డి, బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిలు సంయుక్తంగా మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్లి సంక్షేమ పథకాలు అమలవుతున్నా పనితీరు,అర్హులైన పేదలకు ఏ విధంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయో తెలుస్తుందని అలాగే గ్రామంలోని ప్రధాన సమస్యలను కూడా ప్రజలతో కలిసి తిరగడం ద్వారా తెలుస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమానికి గ్రామంలో ఎక్కడికి వెళ్లినా ప్రజల నుండి అనుహ్య స్పందన వస్తుందని పార్టీలకు,కులాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని చెప్పారు.సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుందని చెప్పారు.అలాగే బనగానపల్లె నుండి తాడిపత్రి ప్రధాన రహదారిలో చెర్లోపల్లె-రామాపురం గ్రామాల మధ్య రోడ్డు సరిగాలేకపోవడంతో వాహనదారులు ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ రోడ్డు పనులను త్వరలోనే మొదలుపెట్టాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. టెండర్లు పూర్తయ్యాయని పనులు మొదలు పెట్టాల్సి ఉందని త్వరలోనే రోడు...

దారుణ హత్య

- వివాహేతర సంబంధం కారణమన్న పోలీసులు

మహానంది, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః మహానందిలోని ఈశ్వర్‌నగర్ కాలనీకి చెందిన రాము (25) అనే యువకుడు శనివారం రాత్రి హత్యకు గురైనట్లు మహానంది ఎస్ఐ నాగార్జున్‌రెడ్డి తెలిపారు. మహానంది సమీపంలోని కాశినాయన అశ్రమం దగ్గర తెలుగుగంగ కాల్వ వద్ద మృతదేహాన్ని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృతికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు వారి బంధువులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకొని ఎస్ఐ నాగార్జున్‌రెడ్డి వివరాలు సేకరించి అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని తల్లి ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదవశాత్తు పత్తి దగ్ధం..

- రూ.లక్ష ఆస్థినష్టం

- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతు

వగరూరు(మంత్రాలయం),సెప్టెంబర్ 4,ప్రభాతవార్త: నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరిధిలోని వగరూరు గ్రామంలో ప్రమాదవశాత్తు జరగిన అగ్ని ప్రమాదంలో పత్తి దగ్ధమైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది.వివరాల మేరకు గ్రామానికి చెందిన కురువ చిన్న రంగన్న అనే రైతు తన పొలంలో పండిన పత్తిని రోడ్డుపై ఆరబోసి వెళ్ళాడు.అయితే గ్రామానికి చెందిన పిల్లలు తాము అగ్గిపెట్టెతో ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు నిప్పు ఆరబోసిన పత్తికి అంటుకుంది.ఈ సంఘటనలో సుమారు 10 క్వింటాళ్ళ పత్తి కాలి బూడిదయ్యింది. ఈ పత్తి విలువ దాదాపు రూ.లక్ష ఉంటుందని రైతు తెలిపాడు.తన పొలంలో ఆరుగాలం కష్టపడి పంటను పండిస్తే చివరకు పంట అగ్నికి ఆహుతయ్యిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.సమాచారం తెలుసుకున్న గ్రామ విఆర్ఓ రొద్దం స్రవంతి సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరగిన తీరును తెలుసుకున్నారు.పత్తి ఎంత కాలిపోయింది తదితర వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు.నివేదికను ప్రభుత్వ ఉన్నతాధికారులకు పంపి రైతును ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామని విఆర్ఓ తెలిపారు.పంట నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు,రైతులు కోరుతున్నారు.

నగరంలో నాణ్యతతో అభివృద్ధి పనులు

- నగర మేయర్ బి వై రామయ్య, ఎంపీ, ఎమ్మెల్యే

కర్నూలు మున్సిపాలిటి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః నగరంలో రోడ్లు, డ్రైనేజి కాల్వలు, భవనాలు వంటి అభివృద్ధి పనులు నాణ్యతతో చేస్తున్నట్లు నగర మేయర్ బి వై రామయ్య అన్నారు. 49,51, 14,17 వార్డులలో రూ.1.16 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మేయర్‌తో పాటు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్, ఎంపీ సంజీవ్‌కుమార్‌లు శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా మేయర్‌మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టిడిపి నాయకులు కాంట్రాక్టర్లను బెదిరించి కమిషన్లు ఇప్పించుకుంటూ పనులన్ని నాసిరకంగా చేశారని ఇప్పటి ప్రభుత్వం మాత్రం వాటికి భిన్నంగా ఎలాంటి అవినీతి లేకుండా కాంట్రాక్టలు పూర్తిస్వేచ్ఛాగా పనులు చేసేలా ప్రొత్సహిస్తుందన్నారు. ఒకవేళ ఎక్కడైనా నాసిరకం పనులు జరుగుతుంటే తమ దృష్టికి తీసుకురావా లని నగర ప్రజలను కోరారు. ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధే మంత్రంగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల్లోకి వెళ్లి అశీస్సులు తీసుకుంటామన్నారు. టిడిపి నాయకులు ప్రజల్లోకి ఏనినాదంతో వెళ్లాలో వారికే తెలియడం లేదన్నారు.

నాడు నేడు పనులకు భూమిపూజ: 18వ వార్డు జోహరాపురంలోని నగర పాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో నాడునేడు పనుల కింద రూ.16 లక్షలతో చేపట్ట నున్న అధునీకరణ పనులకు మేయర్, ఎమ్మెల్యే,ఎంపీలు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ సిద్దారెడ్డి రేణుక, కార్పొరేటర్లు సోంపల్లి కృష్ణకాంత్‌రెడ్డి, కీయా అక్సారి, కైప పద్మలత, పుల్లమ్మ, విజయలక్ష్మీ, కోఅప్షన్ మెంబర్ నయింపాషా, శ్రీరాములు, ఎస్ఇ శేషసాయి, డిఇఇలు రవి ప్రకాష్‌నాయుడు,ఏఇ జనార్ధన్, నాయకులు అక్బర్, అంజనేయులు, లేపాక్షి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపుత్ర పాహిమాం.. రక్షమాం..

ఆదోనిటౌన్, సెప్టెంబర్04, ప్రభాతవార్త ; పట్టణంలోని ప్రధాన రహదారిలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో వినాయక ఉత్సవకమిటీ నేతృత్వంలో కొలువుదీరిన ఉండ్రాలయ్యకు ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఆర్డీఓ రామక్రిష్ణారెడ్డి, డీయస్పీ వినోద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంత, వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ డా.మధుసూదన్, ఉత్సవకమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనోత్సవాన్ని ప్రారంభించారు. అంతకముందు వినాయకుడి ప్రసాదంగా ఉంచిన లడ్డూ, హుండీని ఉత్సవకమిటీ పెద్దలు వేలం నిర్వహించారు. లడ్డూ ప్రసాదాన్ని రూ.90 వేలకు భక్తుడు అర్జునరెడ్డి, హుండీ రూ.32 వేలకు సోమశేఖర్‌రెడ్డి పోటాపోటీగా కైవశం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, మహేందర్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, ఉత్సవకమిటీ సభ్యులు హెచ్.ప్రతాప్, విట్టా రమేష్, కునిగిరి నీలకంఠ, మారుతిరావు, దేవిశెట్టి ప్రకాశ్, ఎం.డి.బసవరాజ్, నీలకంఠప్ప, శ్రీనివాస ఆచారి, నాగరాజుగౌడ్ పాల్గొన్నారు. ప్రారంభమైన నిమజ్జనోత్సవం మేళతాళాలు, బ్యాండు భజంత్రీలకు అనుగుణంగా ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తోపాటు వీహెచ్‌పీ నాయకులు, పట్టణ ప్రముఖులు కాషాయం కండువా తలపాగా చుట్టుకొని ఆధ్యాత్మిక ఆనందంతో నృతం చేస్తూ ఊరేగింపుగా ముందుకు కదిలారు. సాయంత్రం 5 గంటల నుంచి పట్టణంలోని ఆయా వీధుల్లో కొలువుదీరిన 700కు పైగా గణపయ్యలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిమజ్జనోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఆలస్యంగా ప్రారంభమైన నిమజ్జనోత్సవం, విగ్రహాల ఊరేగింపు ముఖ్యమైన ప్రధాన రహదారుల్లో పాత బస్టాండు కూడలి చేరుకోవడానికి రాత్రి 9 గంటలయ్యింది. ఊరేగింపు ఒకేచోటుకు చేరుకోవడానికి పాత బస్టాండు కూడలి వద్ద భక్త జనసంద్రంగా మారింది.

– దాహార్థిని తీర్చిన దాతలు

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఫోటో స్టూడియో నిర్వాహకులు, జిల్లా జంగమ సంఘం సభ్యులు దాహార్థి తీర్చేందుకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారు. అంతేగాకుండా పులిహోర, చిత్రన్నం కూడా పంపిణీ చేశారు.

– భారీ బందోబస్తు

పట్టణం సున్నిత సమస్యాత్మక ప్రాంతం కావడంతో ఉత్సవాలకు జిల్లా ఎస్పీ సిద్దార్థకౌశల్ ఆదేశాల మేరకు డీయస్పీ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అధికారులు, సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

– ఎస్పీ బుల్లెట్ బైక్‌పై పర్యటన

పట్టణంలోని వినాయక నిమజ్జనం సందర్భంగా జిల్లా ఎస్పీ సిద్దార్థకౌశల్ బుల్లెట్ బైకుపై ప్రధాన రహదారుల్లో నిమజ్జనోత్సవానికి తరలుతున్న గణనాథులను సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో పోలీసు అధికారులకు సూచనలు ఇస్తూ కలియతిరిగారు. ఆయన బుల్లెట్‌పై డీయస్పీ వినోద్‌కుమార్, ఇతర బుల్లెట్ బైకులపై సీఐలు, డీయస్పీలు కలియ తిరిగారు.

జీవన దిక్సూచి..

(మొదటి పేజీ తరువాయి) 1931లో డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డి తర్వాత ఆంధ్ర యూనివర్సిటి వైస్ ఛాన్సులర్‌గా పదవిని అధిష్టించారు. 10 సంవత్సరాల పాటు అటు సంస్థకు ఇటు యూనివర్సిటి గ్రంథాలయానికి కొత్త రూపురేఖలు దిద్దారు. ఈ కాలంలోనే చైనా ప్రభుత్వం ఆహ్వానంపై ప్రాచ్యా, దార్శనిక శాస్త్రంపై ఉపాన్యాసం చేశారు. 1946లో అమెరికా ఆహ్వానంపై 14 యూనివర్సిటీలలో ఉపాన్యాసలిచ్చి మహావక్తగా, 'సర్' గా అభినందనలు అందుకున్నారు. పైగా 1932నుండి 52 మధ్యకాలంలో ఆక్స్‌ఫర్డు విశ్వ విద్యాలయంలో 'స్పాల్డింగ్ ప్రొఫెసర్ ఆఫ్ ఈస్టార్న్ రిలిజియన్ అండ్ ఎథిక్స్' పదవిని పొందిన తొలి భారతీయుడిగా నిలిచారు. వీరి రచనలు, బిరుదులు ఓ ఎత్తయితే గాంధీజీ 75వ జయంతోత్సవం సందర్భంగా ప్రచురించిన 'సావనీరు'కు సంపాదకీయం రాయడం, రవీంద్రనాథ్ ఠాకూర్ కవిత్వ తత్వంపై ఓ బృహత్ గ్రంథాన్ని రచించడం ద్వారా సర్వేపల్లిని మనకు మరో కోణంలో చూపిస్తాయి. రోజూకు 12గంటలు పుస్తకపఠనంలో గడుపుతూ, విద్యావేత్తగా, వక్తగా, గ్రంథాలయ సంస్కర్తగా ఉన్న సమయంలో అప్పటికే 'ప్లేటో' చెప్పిన మాటలు ఆయనను రాజకీయాలవైపు నడిపించాయి. 'తత్వవేత్తలు రాజ్యాధిపతు లైనప్పుడే ప్రపంచం బాగుపడుతుంది' అన్న ప్లేటో కల నిజం చేస్తూ రాజనీతిజ్ఞుడుగా, పరిపాలనాధక్షుడుగా నిలిచారు. రాజ్యాంగ విధాన పరిషత్తు సభ్యుడిగా మొదలైన రాజకీయ జీవితం రష్యాలో భారత రాయబారి స్థాయి వరకు ఎదిగింది. అప్పటిదాక రాయబారిగా పనిచేసిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చెల్లెలు విజయలక్ష్మి పండిట్‌కు స్టీల్ మ్యాన్ ఆఫ్ రష్యా 'స్టాలిన్'తో ఓ ఇంటర్వ్యూ సైతం దొరకగా పోగా సర్వేపల్లిని స్టాలిన్ స్వయంగా 'క్రెమ్లిన్'కు ఆహ్వానించడంపై సంచాలనాత్మక వార్త అయింది. 10 సంవత్సరాలు ఉప రాష్ట్రపతిగా, 5సంవత్సరాలు భారత రాష్ట్రపతిగా నిలిచి ప్రపంచ దేశాలు పర్యటించారు. రెండవ పర్యాయం(1967)లో దేశాధ్యక్ష పదవి తిరిగి వరించినా వృద్ధాప్యం వల్ల స్వచ్ఛందంగా ఆ పదవిని వదులుకున్నారు. (ఈ విషయం నేటి రాజకీయ నాయకులకు సరిగా తెలియదు)..ప్రపంచ వ్యాప్తంగా వందకు పైగా గౌరవ డాక్టరేట్లు, బిరుదులను, పురస్కారాలను అందుకున్న రాధాకృష్ణన్ 'గురుబ్రహ్మ'గానే చిరస్థాయిగా నిలిచిపోయారు. దానికి కారణం జ్ఞానతృష్ణతో జీవించడం, జ్ఞానాన్ని పంచడం అన్న రెండు అంశాలు ఆయన జీవన వాహికలు కావడమే.. అందుకే 'విద్యా అనేది మనుష్యులందరి మధ్య సమైక్యతకు, పరిపూర్ణతా సిద్ధికి అన్వేషణ' అంటూ నిర్వచించారు. పెద్ద పెద్ద భవనాలు, ఆధునిక పరికరాలు మంచి ఉపాధ్యాయుడికి బదులుగా వచ్చేవి కావని పేర్కొన్నారు. సామర్థ్యం కలవారిని ఉపాధ్యాయ వృత్తివైపు ఆకర్శించేందుకు ప్రయత్నం సర్వత్రా జరగాలని కోరుకున్నారు. అటువంటి ఉపాధ్యాయుడికి సుఖమయ జీవితం గడుపడానికి కావల్సిన సానుకూల పరిస్థితులను కల్పించాలని ఆశించారు. తాను ఉత్తమ గురువుగా ప్రశంసలందుకోవడమేకాక, ఎందరో ఉత్తమ గురువులు రావాలని, వారికి సర్వత్రా మంచి జీవితం ఉండాలని కోరుకున్న సర్వేపల్లి గురువులకే గురువుగా బాసిల్లడం సహజమే..

ఆ మహన్నీయున్ని జన్మదినం గురు పూజోత్సవంగా జరుపుకోవడం భారతీయుల అదృష్టం.

వృత్తి పరంగా సవాళ్లకు ఎదురీది, సృజన చూపి, విలక్షణ బోధనతో అంకితమయ్యేవారే అసలు సిస్సలు గురుదేవుళ్లు.. వెలుగులు పంచి, విలువలు చాటే ప్రతి గురువు మార్గదర్శి. పరమ పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించేవారు చిత్తశుద్ధితో, అంకిత భావంతో-విద్యార్థుల్ని తీర్చిదిద్దడమే తమ ఏకైక లక్ష్యంగా భావించాలి. తాము కూడా విలువల్ని పాటిస్తూ విద్యార్థులను సన్మార్గంలో నడిపేందుకు మార్గదర్శకం కావాలి. అప్పుడే సమసమాజ నిర్మాణానికి అవకాశం ఉంటుంది. అలా జరిగినప్పుడే ఉపాధ్యాయులకు సమాజంలో అత్యున్నత గౌరవ మర్యాదలు లభిస్తాయి.. ఇది సర్వేపల్లి జీవితం ద్వారా ప్రతి ఉపాధ్యాయుడు తెలుసుకోవల్సిన గురుతర బాధ్యత..

కలెక్టరేట్ అఫీసులో పరిపాలన గణపతికి విడ్కోలు

(మొదటి పేజీ తరువాయి) అనంతరం జిల్లా కలెక్టర్‌ను వేదపండితులు శాలువతో సత్కరించి ఆశీర్వదించారు. డిఆర్వో పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, ఆర్డీఓ శ్రీనివాసులు, తహశీల్దార్ శ్రీనివాసులు, కలెక్టరేట్ ఎఒ శ్రీనివాసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గణేష్ విగ్రహాన్ని ఊరేగింపుగా చిన్నచెరువుకట్టవద్దకు తీసుకువెళ్లి అక్కడ బొజ్జగణపయ్యను ట్యాంకుబండ్ తరహాలో నిమజ్జనాన్ని చేశారు. జైబోలో గణేష్ మహారాజ్‌కి, ఓ బొజ్జగణపయ్య అంటూ ఉత్సాహంగా, ఉల్లాసంగా కేకలు వేస్తు యువత విగ్రహాల మందు నాట్యాలు, డాన్స్‌లు చేస్తు విగ్రహాలను తరలించారు. ఐదురోజులు వినాయకచవితి సంబరాలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో చిన్న,పెద్ద అనేతారతమ్యం లేకుండా, కులమతాలకు అతీతంగా ఈపండుగను జరుపుకున్నారు. గణనాథుడు తల్లిఒడికి చేరుకునే ఘట్టం కనువిందుచేశాయి. 40 సంవత్సరాలుగా నంద్యాల ప్రజలు ఎదురు చూసిన జిల్లా ఏర్పడడం శుభదాయకమన్నారు. మొదట వినాయక నిమజ్జనం, రాజకీయ నాయకులు, అధికారులు ఇబ్బందులు లేకుండా ఘనంగా నిర్వహించారు. గత పదిరోజుల ముందే కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, కమిషనర్, విద్యుత్‌శాఖ, శానిటేషన్, పోలీస్, ట్రాఫిక్ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో ఈశుభకార్యం విజయవంతంగా కొనసాగిందన్నారు. గణేష్ ఉత్సవకమిటీ సభ్యులు రామకృష్ణరెడ్డి, రవీంధ్రనాద్, ఖందేశ్యాంసుదర్‌లాల్ తదితరులు పాల్గొన్నారు. గణపతులను ప్రత్యేక క్రైయిన్ ద్వారా గంగమ్మ తల్లిఒడికి చేర్చారు. కలెక్టర్ మాట్లాడుతూ వినాయకచవితి పండుగ అందరు అనందంగా చేసుకున్నారని మొదటిసారి జిల్లాలో నిమజ్జనంలో పాల్గొడం సంతోషంగా ఉందన్నారు. ఎస్పీ మాట్లాడుతూ అన్నిశాఖల అధికారుల సమన్వయంతో సహకరించడం వల్ల ఈపండుగ విజయవంతం అయిందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పండుగ ప్రశాంతవాతావరణంలో జరిగిందన్నారు. కనీవిని ఎరగని రీతిలో 872 చిన్న, పెద్ద వినాయక విగ్రహాలు రాత్రి ప్రొద్దుపోయే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తల్లిఒడికి చేర్చారు. ప్రజలు నిమజ్జనాన్ని ఆనందంగా తిలకించారు.

రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం..

(మొదటి పేజీ తరువాయి) నిర్మాణం చేపడతామని చెప్పారు. అలాగే రామాపురం గ్రామంలోని పేదలకు మంచి స్థలంలో ఇంటి పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జయచంద్రారెడ్డి,జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,రఘునాథరెడ్డి,సర్పంచ్ చౌడమ్మ,ఎంపిటిసి పేరం వెంకటసుబ్బారెడ్డి,వైసీపీ నాయకుడు బొబ్బల మదనగోపాల్‌రెడ్డి,సుంకారి వెంకటేశ్వరరెడ్డి, విశ్వనాథరెడ్డి, రామసుబ్బారెడ్డి,పాల నాగిరెడ్డి,గిరి,ప్రమోద్ గౌడ్,రామారావు, శ్రీనివాసరెడ్డి,ప్రకాష్ గౌడ్,రమేష్‌రెడ్డి, రామచంద్రుడు,వడ్డె పుల్లయ్య,మండల అధికారులు,గ్రామ సచివాలయ సిబ్బంది,వలంటీర్లు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా సర్వేయర్‌ల నూతన కార్యవర్గం ఎన్నిక

కర్నూలులీగల్, సెప్టెంబర్04, ప్రభాతవార్త ; కర్నూలు జిల్లా సర్వేయర్‌ల నూతన కార్యవర్గం ఎన్నికయ్యింది. ఈ మేరకు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే కె.ఉమాపతి ఆధ్వర్యంలో ఎన్నికయ్యారు. ఇందులో అధ్యక్షుడిగా హేమంత్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయుడుగా సాయికుమార్, సెక్రటరీగా బి.విజయప్రకాష్, జాయింట్ సెక్రటరీగా పి.షాజిదాఖానం, ట్రెజరర్‌గా ఎం.రమేష్‌బాబు, సభ్యులుగా ఎన్.చక్రపాణి, రంగేశ్వరరావు, రుద్రగౌడ, బి.వెంకటేష్, సుధీర రెడ్డి, కె.సోమేశ్వరిలను ఎన్నుకున్నారు. వీరు సర్వేయర్‌ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తీర్మానించారు.

మానవుని సహజమైన గుణం దేవుడిని వెతకడం..

– కర్నూలు కతోలిక కార్య నిర్వాహకులు ఫాదర్ అంతోనిచౌరప్ప

ఆదోనిలీగల్, సెప్టెంబర్04, ప్రభాతవార్త ; సర్వలోక సృష్టికర్త అయిన దేవుడు సృష్టిని ఒక్కసారిగా సృష్టించడం జరిగిందని, అందులో మానవాళిని కూడా సృష్టించడం జరిగిందన్నారు. ఆ మానవుని యొక్క సహజమైన గుణం దేవుడిని వెదకడం అని కర్నూలు కతోలిక మిషన్ కార్యనిర్వాహకులు రెవరెండ్ ఫాదర్ అంతోనిచౌరప్ప పేర్కొన్నారు.ఈమేరకు ఆదివారం పట్టణంలోని మండిగిరి కతోలిక చర్చిలో విచారణ గురువు ఫాదర్ కోల విజయరాజు ఆధ్వర్యంలో ముందస్తు ఉపాధ్యాయుల దినోత్సవం, వృద్ధులు, దంపతులను ఘనంగా సన్మానించి వారిని గౌరవించారు. రోమ్‌నగర కతోలిక ప్రపంచ పీఠాధిపతి 'పోప్' ప్రాంచీస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. మానవుని జ్ఞానం దేవుడిచ్చాడని ఆ జ్ఞానంలోనే దేవుని వెతికి ఆరాధించాలన్నారు. రానురాను సమాజంలో అన్ని విలువలు దిగజారి పోతున్నాయన్నారు. మనకున్న దుర్గుణముల వల్ల దేవుడిచ్చిన వరాలను కోల్పోతున్నామన్నారు. దేవుని యెడల ఆధ్యాత్మికశక్తి చాలా అవసరమన్నారు. దాదాపు వెయ్యి మంది ప్రజలు పాల్గొన్నారు. అనంతరం వారికి భోజన వసతులు కల్పించారు. సెయింట్ అంతోనీస్ అనాథాశ్రమ బోర్డింగ్ డైరెక్టర్ ఫాదర్ జాన్‌డేవిడ్, సహాయక గురువు రెవరెండ్ ఫాదర్ లోకదళ్ బాలయేసు, కన్యాస్త్రీలు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

నిమజ్జనంలో ఉచిత నీటి సరఫరా..

ఆదోనిలీగల్, సెప్టెంబర్04, ప్రభాతవార్త ; గణేష్ నిమజ్జనం సందర్భంగా ఆదివారం సేవా కార్యక్రమాల్లో భాగంగా హీరో మహేష్‌బాబు అభిమానులు ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత తాగునీటిని అందించారు. అలాగే జిల్లా బలిజ జంగమ సంఘం ఆధ్వర్యంలో బసవరాజుస్వామి తాగునీటిని భక్తులకు అందజేశారు. హీరో మహేష్‌బాబు అభిమాన సంఘం అధ్యక్షుడు దశరథ్‌సింగ్ మాట్లాడుతూ తమ హీరో మహేష్‌బాబు లాగానే తాము కూడా సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా గణేష్ నిమజ్జనోత్సవాల్లో పాల్గొంటున్న భక్తులకు తాము తాగునీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. సమాజానికి కూడా సేవలు అవసరమన్నారు. అక్కడక్కడ కూడా నిమజ్జనంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు.

అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి

(మొదటి పేజీ తరువాయి)

వార్త : మీ పేరు. ?

సిఈఒ : గాదె నాసర రెడ్డి.

వార్త : తల్లిదం డ్రుల పేరు, వృత్తి ?, ఎన్నో సంతానం.?

సిఈఒ : తండ్రి గాదె వెంకటేశ్వరరెడ్డి, (టెలికాం సూపర్ వైజర్‌గా పని చేసేవారు). తల్లి పెద్ద రంగమ్మ. ఐదు మంది సంతానంలో చివరివాడను.

వార్త : భార్య పేరు, పిల్లలు .?

సిఈఒ : భార్య : శేషకుమారి, గృహిని, ఇద్దరు కూతుర్లు,

వార్త : మీ స్వస్థలం, విద్యాబ్యాసం.?

సిఈఒ : ప్రకాశం జిల్లా, మార్కాపురం. బి.ఎ.ఎల్, బి.ఎం.

వార్త : తొలి ఉద్యోగ ప్రస్తానం, ప్రమోషన్లు, ప్రశంసలు ఎన్ని.?

సిఈఒ : ప్రకాశం జిల్లాలోనే 1991లో తొలిసారిగా ఎంపిడిఒగా ఉద్యోగ ప్రస్తానం ప్రారంభమై దాదాపు దాదాపు 20 సంవత్సరాలు సొంత జిల్లాలోనే ఎంపిడిఒగా విధులు నిర్వర్తించాను. 1991 నుంచి 2001 వరకు కురిచేడు ఎంపిడిఒగా 2001 నుంచి 2006 వరకు తుర్లుపాడు, 2006 నుంచి 2010 వరకు పెద్దహరివీడు ఎంపిడిఒగా పని చేశాను. 2010 నుంచి 2015 వరకు డిఆర్‌డిఎలో అదనపు పిడిగా 2016 నుంచి 2019 వరకు డ్వామా అదనపు పిడిగా పని చేశారు. 2015-16లో నెల్లూరు జిల్లా మర్రిపాడు, 2020 నుంచి 2022 వరకు బోగోలు ఎంపిడిగా పని చేశాను.

వార్త : ఉమ్మడి కర్నూలు జిల్లాలో సచివాలయాలు ఎన్ని, ఏ దశల్లో ఉన్నాయి.?

సిఈఒ : మొత్తం 882 గ్రామ సచివాలయాలు మంజూరయ్యాయి. కరూ ్నలు జిల్లాలో 465, నంద్యాలలో జిల్లాలో 417 సచివాలయాలు ఉన్నాయి. ఇప్పటి వరకు కర్నూలు జిల్లాలో 181 సచివాలయాలు పూర్తయ్యాయి. 89 బేస్‌మట్టం లెవల్‌లో, 70 రూప్ లీడ్, 43 ఆర్‌సిసి, 43 పిన్‌షింగ్, మిగిలినవి ఫిజికల్ సమస్యతో ఉన్నాయి. నంద్యాల జిల్లాలో మొత్తం 417 సచివాలయాలు ఉన్నాయి. అందలో 264 పూర్తయ్యాయి. 35 బేస్ లెవల్, 26 రూప్ లెవల్, 28 ఆర్‌సిసి, 56 పినిషింగ్‌లు మిగిలినవి ఫిజికల్ కంప్లేయింట్‌లో ఉన్నాయి.

వార్త : గ్రామ సచివాలయాలను ఎప్పటికి పూర్తి చేస్తారు.?

సిఈఒ : 2022 అక్టోబర్ చివరి నాటిని గ్రామ,వార్డు సచివాలయాలను 100 శాతం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

వార్త : జిల్లాలో గ్రామీణ ప్రజలకు ఎలాంటి సేవలు అందిస్తున్నారు.?

సిఈఒ : జిల్లా అభివృద్ధి పథంలో నడిచేందుకు గ్రామ సచివాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. గ్రామ సచివాలయాల్లోనే ప్రజలకు అత్యధిక పౌర సేవలు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం. అందుకు అనుగుణంగా గ్రామ సచివాలయాల్లో సిబ్బంది, వివిధ రకాల పౌర సేవలు అందించేలా చూస్తున్నాం.

వార్త : గ్రామ సచివాలయాల్లో ప్రజలకు సరైన సేవలు అందడం లేదనే ప్రచారం ఉంది. అధికారుల పర్యవేక్షణ ఎలా ఉంది.?

సిఈఒ : గతంలో ఎన్నడూ లేనని సేవలు గ్రామ సచివాలయాల్లో అందిస్తున్నారు. ఏదైన కొన్ని చోట్ల టెక్నికల్ సమస్యల వల్ల కొన్ని సేవలు అందకపోవచ్చు.వాటిని కూడా వీలైనంత త్వరలో పరిష్కరిస్తాం. గ్రామ సచివాలయాల పని తీరును అంతా ఎంపిడిఒలు పర్యవేక్షిస్తారు. గ్రామ సచివాలయాల్లో సేవలం దించని, నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బందిపై చర్యలు తీసుకోడానికైకి ఎంపిడిఒకు పూర్తి అధికారం ఉంటుంది.

వార్త : సచివాలయాల్లో ఎలాంటి సేవలు అందిస్తున్నారు.?

సిఈఒ : గతంలో ప్రజలు తమ పనుల పనుల నిమిత్తం తహశీల్దార్, ఎంపిడిఒ, మీ సేవల చుట్టూ పట్టణాలకు తిరిగే వారు. కానీ సచివాలయాలు వచ్చాక ఇన్‌కం, క్యాస్టు, రైలుకు భూ రికార్డులు, ఎరువులు తదితర సేవలను సచివాలయాల్లోనే అందిస్తున్నారు. భవిష్యత్‌లో లాభాపేక్ష లేకుండా ప్రతి సర్టిఫికెట్‌ను ల్యామినేషన్ కూడా అక్కడ చేసేలా చేయనున్నాం.

వార్త : జిల్లాలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపడుతున్నారు.?

సిఈఒ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజాప్రతినిధులతో గడప గడపకు మన ప్రభుత్వం పేరుతో ఇంటింటికి స్థానిక ఎమ్మెల్యేతో సహా ప్రజాప్రతినిధులు,అధికారులు వెళ్తున్నారు. అందులో ప్రజల నుంచి వచ్చిన ప్రధాన సమస్యలను గుర్తించి ప్రాధాన్యత క్రమంగా పనులు చేయనున్నాం.

వార్త : గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎంత నిధులు కేటాయిస్తున్నారు. ఎలాంటి పనులు చేస్తున్నారు.?

సిఈఒ : ప్రతి గ్రామ పంచాయతీకి రూ. 20 లక్షల చొప్పను అభివృద్ధి పనులు చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందు కోసం ఓ ప్రత్యే క యాప్ ఉంది. గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే అధ్యక్షతన, ఎంపిడిఒ కన్వీనర్‌గా గ్రామ సభ నిర్వహించి గ్రామంలో సమస్యలను ప్రాధాన్యత క్రమంగా పరిష్కరిస్తాం. ఇదంతా మండల పరిషత్ పర్యవేక్షణలో **ఉదాహరణకు :** తాగునీరు, రోడ్లు, డ్రైన్స్, కరెంటు, కల్వర్టులు తదితర పనులు..

వార్త : జిల్లా అభివృద్ధిపై సమీక్షించే స్టాండింగ్ కమిటీ సమావేశాలకు జిల్లా స్థాయి అధికారులు గైర్హాజరవుతున్నారు. ఏమైనా చర్యలున్నాయా.?

సిఈఒ : ప్రతి సమావేశాలకు జిల్లా స్థాయి అధికారులు నివేదికలతో రావాలని మెస్సేజ్ చేస్తున్నాం. వరుసగా నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకుంటాం. ఈ మధ్యనే ఐటిడిఎ పిఒకు నోటీసులు పంపాము. భవిష్యత్‌లో హాజరయ్యేలా చూస్తాం.

అయ్యా సిఎం గారు..
ఓపక్క ఉపాధ్యాయ హక్కులను హరిస్తు మరోపక్క సన్మానాలా...

– ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు దూరంగా ఉంటాం –ఎపీటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు

నంద్యాల విద్య, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః విద్యాసంవత్సరమంతా ఉపాధ్యాయులపై సాచివేత దోరణి చూపుతూ గురుపూజోత్సవం రోజుమాత్రం చేసే సన్మానాల మాకొద్దు అంటూ ఇప్పటికే అనేక ఉపాధ్యాయ సంఘాలు పేర్కొన్నాయి. ఇందులో ఏపీటిఎఫ్ కూడ ఈ వేడుకలకు దూరంగా ఉంటున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల పేర్కొన్నారు. ఆదివారం పశ్చిమరాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉమ్మడి సమావేశం నంద్యాల్లో పిజి కళాశాల యందు నిర్వహించారు. పూర్వ ప్రధానకార్యదర్శి పాండురంగ వరప్రసాద్‌రావు, శ్యాంసుందర్‌రెడ్డి, ఆశోక్‌కుమార్, రవికుమార్, ముత్యాలప్ప, కృష్ణారెడ్డి, రఘురామయ్యలు పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు, అధికారులు రాష్ట్రంలో ఉపాధ్యాయుల పట్ల అణిచివేత దోరణి ప్రదర్శిస్తు క్రిమినల్‌కేసులు పేడుతూ వివిధ రకాల యాప్‌ల నిర్వహణతో బోధనేతర పనులు చేయిస్తు దోషులుగా చూపుతున్న సిఎం గారు. మా కష్టాలు చూడండి. మరో వైపు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానం చేస్తామని ద్వంద ప్రమాణాలను ఎండగడుతూ నిరసనగా వేడుకలకు దూరంగా ఉంటామని పిలుపునిచ్చారు.పేద,బడుగు,బలహీనవర్గాల పిల్లలనువిద్యకు దూరంచేస్తు పాఠశాలల్లో విద్యాప్రమాణాలు తగ్గిపోయేందుకు కృషిచేస్తున్నారని వాపోయారు. తరగతి గదిలో బోదనాస్వేచ్ఛాను కల్పిస్తే దానినే ఘనసన్మానంగా భావిస్తామని పేర్కొన్నారు. వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తు సొంత మొబైల్ ఫెషియల్ యాప్‌ను ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు రామచంద్రారెడ్డి, శివయ్య, నాగరాజు, బాలనాగిరెడ్డి, సిరాజుద్దిన్, వెంకటేష్, నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని బహిష్కరించండి

నందికొట్కూరు,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త: విద్యారంగ సమస్యల పట్ల ఏ మాత్రం గౌరవం లేని ఏపి ప్రభుత్వం నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవాన్ని, అవార్డులను ఉపాధ్యాయులందరు భహిష్కారించాలని డి.టి.యఫ్.రాష్ట్ర కౌన్సిలర్ గాదె రోశన్న ఓ ప్రకటలనలో పిలుపు నిచ్చారు. టీచర్లను రౌడీషీటర్ల కంటే ఘోరంగా బైండవర్ కేసులు, ఎక్కడికి వెళ్ళిన నిఘాలు పెట్టి వేధిస్తున్న ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవం జరపడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. విద్యాశాఖ విడుదల చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు 84, 85,117లను ఉపాధ్యాయులు వ్యతిరేకించడంతో పాటు ప్రజలలో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరిగేటట్లు ఉద్యమించడం ప్రభుత్వానికి కంటగింపుగా మారిందని, దీంతో ఉపాధ్యాయులను వేధించడం మొదలు పెట్టిందని ఎన్ని ఇబ్బందులు పెట్టిన తమ డిమాండ్ సి.పి.యస్.ను రద్దు చేసేంత వరకు పోటాలు చేస్తామని ఆయన తెలిపారు. ప్రధానంగా ఉపాధ్యాయులకు ఫేసియల్ అటెండెన్స్ ప్రక్రియను నిలిపివేయాలి, ఉమ్మడి సర్వీస్ రూల్స్ ప్రాతిపదికన అన్ని యాజమాన్యాల వారికి డైట్, డిప్యూటి, డి.ఇ.ఓ.యం.ఇ.ఓ., జెయల్‌యస్‌గా ప్రమోషనులల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి సి.పి.యస్.రద్దుచేసి పాతపెన్స్‌న్ విధానాన్ని అమలుచేయాలని ఆయన కోరారు.

ఎంఈవోగా బాధ్యతలను స్వీకరించిన నారాయణ..

కోసిగి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త : ఎట్టిేలకు కోసిగి మండల విద్యాధికారిగా సిఎస్ఎల్ నారాయణ ఆదివారం ఎంఈవోగా బాధ్యతలను స్వీకరించారు.. గత కొంత కాలంగా కోసిగి మండలానికి విధ్యాధికారి లేకపోవడంతో ఇంచార్జీ పాలనే కొనసాగింది.. దీంతో మండలంలో అక్షరాస్యత తగ్గుతూ వచ్చేది.. కారణం ఉపాధ్యాయుల్లో అంకితభావం కొరవడడంతో పాటు వారిపై పర్యవేక్షణ లేకపోవడం, అలాగే విద్యాధికారి పట్ల నిర్లక్ష్యం ఉండడంతో కోసిగి మండలంలో అక్షరాస్యత చివరకు చేరింది.. కాగా ఈ విషయాన్ని పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తమ మండలానికి విద్యాధికారి కావలెనని ఎంఎల్ఎల బాలనాగిరెడ్డి జిల్లా అధికారులకు సూచించడం జరిగింది.. దీంతో కర్నూలు బిక్యాంప్

ఏకగ్రీవంగా ఎన్నికైన నంద్యాల జిల్లా రెవిన్యూ సర్వీస్ అసోసియేషన్

నంద్యాల రూరల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నంద్యాల జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఆదివారం నిశాంత్‌భవన్‌లో జరిగాయి. ఈఎని న్నికల్లో అభ్యర్థు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి గిరికుమార్‌రెడ్డి తెలిపారు. ఈఎన్నికలు కర్నూలు జిల్లా కిరణ్ రాష్ట్రకార్గవర్గ సభ్యులు ఎపిఆర్ఎస్ఎ అమరావతి అధ్వర్యంలో ఎన్నికలను నిర్వహిం చారు. జిల్లాలోని మూడు డివిజన్లు అయిన ఆత్మకూరు, డోన్, నంద్యాల మరియు కలెక్టరేట్ యూనిట్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎన్నికల అధికారి గిరికుమార్‌రెడ్డి మాట్లాడుతూ నూతన అధ్యక్షుడుగా కామేశ్వర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శులుగా రామచంద్రరావులు ఎన్నుకున్నారు. ఈఎన్నికల్లో కేవలం కామేశ్వర్‌రెడ్డి, రామచంద్రరావుల ప్యానల్ సంబంధించి 21 మంది నామినేషన్లు వేశారు. ఒకేప్యానల్ వ్యక్తులు నామినేషన్లు దాఖలుచేయడం ఎన్నికల అధికారి ఏకగ్రీవంగా ప్రకటించారు. కోశాధికారిగా నాగరాజు, సహాయధ్యక్షులుగా సత్యశ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా సురేఖ, షాని వ్జ్, హరికృష్ణ, మధుసూధన్‌రావు, నిర్వాహక కార్యదర్శిగా ప్రసాద్, క్రీడల సాంస్కృతిక కార్యదర్శిగా సంజీవకుమార్, సంయుక్త కార్య దర్శిగా అనిల్‌కుమార్, మధుసూధన్, అల్లాబకాష్, సాయి, కార్యనిర్వాహక సభ్యులుగా యుగంధం ్‌రెడ్డి, అంజనేయులు, సునిల్‌రాజు, ప్రసాద్, నాగాంజనేయులు, చంద్రశేఖరయ్య, మధుసుధాకర్ తదితరులు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధానకార్యదర్శులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా రెవిన్యూ అసోసియేషన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రెవిన్యూ ఉద్యో గుల సమస్యలు పరిష్కరించడానికి తమవంతు కృషిచేస్తామన్నారు. అసోసియేషన్ మరింత అభివృద్ధికి తమశాయశక్తుల కృషిచేస్తామని తెలిపారు.

బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా.. నియమితులైన మీసాల ప్రేమ్‌కుమార్

- 1992 నుండి విద్యార్థి దశలోనే ఏబీవీపీలో చేరిక
- అప్పటి నుండి బీజేపీ పార్టీలో కొనసాగుతూ 2018లో ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు
- 2019 సార్వత్రిక ఎన్నికల్లో కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు

కర్నూలురూరల్, సెప్టెంబర్4, ప్రభాతవార్త: ఆదివారం బీజేపీ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పొలంకి రామస్వామి అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా బీజేపీ ముఖ్యనేతలు బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన మీసాల ప్రేమ్‌కుమార్‌ను రాష్ట్ర యువ మోర్చ ప్రధాన కార్యదర్శి బైరెడ్డి శబరి, బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలంగి నరసింహవర్మ, ఉపాధ్యక్షులు రాఘవేంద్ర, జిల్లా మహిళా అధ్యక్షులు మాలతీలు మీసాల ప్రేమ్‌కుమార్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీసాల ప్రేమ్‌కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాలలో తిరుగుతూ ప్రజలకు చేరువై ప్రజా సమస్యల పై అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం, రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అనేక కేసులను ఎదుర్కొనడం, దళితుల సమస్యల పట్ల పోరాటాలు చేయడం, బీజేపీ పార్టీ అప్పగించిన పనులను ఎంతో బాధ్యతగా చేయడం వల్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ నన్ను దగ్గరగా గుర్తించి పార్టీ కార్యక్రమాలలో నేను ఎంతో చురుకుగా గమనించి నాకు మరిన్ని బాధ్యతలు అప్పజెప్పి రాష్ట్ర ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని ఆయన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. అదే విధంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పెద్దలు నాపై నమ్మకముంచి ఈ బాధ్యతలు అప్పగించారు. వారి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా దళితుల పై జరుగుతున్న అనేక సంఘటనలు, కులాంతర వివాహాలు చేసుకున్న దళితులను చంపివేయడం, దళితులను మూధనమ్మకాల ద్వారా అణగదొక్కడం, దళితులను రాజకీయంగా ఎదగకుండా చేస్తున్న వారిని దళితులను అన్ని రకాలుగా చైతన్యవంతులను చేసి వారు అభివృద్ధి చెందేలా పార్టీ నాకు అప్పజెప్పిన బాధ్యతలను వందకు వంద శాతం నెరవేరుస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు గ్రామీణ మండల కార్యదర్శి సద్దల మధుకిశోర్, ఉపాధ్యక్షులు పిక్కిలి ఏమల్లేష్‌లు పాల్గొన్నారు.

చదవుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

వెలుగోడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని గ్రామ సర్పంచ్, యం.పి.పి. లాలం రమేష్ అన్నారు. ఆదివారం భారత క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూయువ కేంద్ర వారి సహకారంతో ప్రేరణ రూరల్ డెవలప్‌మెంట్ అధ్యక్షులు నూలు నాగేశ్వరరావు అధ్యక్షతన కబడ్డీ పోటీలు ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు యువత క్రీడల్లో పాలొ ంటే ఉల్లాసం ఉంటు ధైర్యంగా ఉంటారన్నారు. చదువకు ఇచ్చే సమయాన్ని కొంత క్రీడలకు కేటాయిస్తే అది ఎంతో తోడ్పడుతందన్నారు. యువకులు సెల్‌ఫోన్‌లో ఆడే గేమ్స్ వల్ల శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కోంటారని, కావున విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలన్నారు. ఆటలలో విద్యార్థులు గెలుపు ఓటమిలను సమానంగా చూడాలని ఎ.బి.వి.పి. జిల్లా ప్రముఖ్ అన్నెం పార్థసారధి, విద్యాకమిటి చైర్మన్ అచ్చన్న అన్నారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.2వేలు, రెండవ బహుమతిగా రూ.వెయ్యిరూపాయలు ఇవ్వబడుతుందని నిర్వాహాకులు తెలిపారు.

నెహ్రూనగర్‌లో శుద్ధజలాలు సరఫరాచేసేందుకు శ్రీకారం

పగిడ్యాల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త : పగిడ్యాల మండలం నెహ్రూనగర్ గ్రామ పంచాయతీలోని ప్రజలకు శుద్ధజలాలను సరఫరాచేసేందుకు శ్రీకారం చుట్టారు. అదివారం సర్పంచ్ కూరాలకు రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు వీరన్నయాదవ్, మల్లికార్జున అదేశాలమేరకు సిబ్బంది గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకులు, జిఎల్ఎస్, మినీవాటర్ ట్యాంకులు శుభ్రంచేయిం చారు. ట్యాంకులను క్లోరినేషన్ చేసి, ట్యాంకుల చుట్టపక్కన శుభ్రం చేయించి బ్లీచింగ్ ఫౌడర్ చల్లారు. ప్రజలకు శుద్ధమైన జలాలను సరఫరాచేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందనీ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ శుద్ధమైన జలాలను సరఫరా చేయడంతోపాటు ట్యాంకుల పరిసరాలను కూడా శుభ్రం చేయిస్తున్నామన్నారు. ప్రజలు వర్షాభావపరిస్థితిని దృష్టిలో తమ చుట్టూవున్న పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. అదేవిధంగా అరోగ్యాలను దృష్ట్య వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలనీ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి ప్రజలను కోరారు.

వల్లూరులో వినాయకుడి లడ్డూ వేలం

కౌతాళం, సెప్టెంబర్04, ప్రభాతవార్త ; మండలంలోని వల్లూరు గ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా లడ్డూ వేలం పాటను నిర్వహించినట్లు టీడీపీ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్పగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగానే ఈ యేడాది కూడా వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు చెప్పారు. గ్రామంలో వినాయకుడు పండగ ఐదు రోజులు జరుపుకుంటున్నట్లు చెప్పారు. నిమజ్జనం సందర్భంగా ఆదివారం లడ్డూ వేలం పాటను నిర్వహించగా రూ.4,100కు దక్కించుకున్నామని చెప్పారు. వినాయకుడు ఆశీస్సులు గ్రామంలో ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి కృషిచేస్తా

-ఎస్సీ కార్పొరేషన్ ఎండి

నంద్యాల హాస్పటల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః అట్టడుగు గిరిజన సంక్షేమ అభివృద్ధికి నావంతు కృషిచేస్తానని ఎస్సీ కార్పొరేషన్ ఎండి చిన్నరాముడు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని వివేకానంద అడిటోరియంలో జిల్లా అద్యక్షులు బాలనాయక్ అధ్యక్షతన అత్మీయ సన్మాన కార్యక్రమాలు నిర్వహిం చారు. ప్రస్తుత సమాజానికి కష్టపడే మనస్థత్వం ఉండాలని ఒక సాధారణ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ స్థాయి నుంచి ఐఎఎస్ స్థాయికి ఎదిగిన చిన్నరాముడు జీవితం యువతకు నేటి సమాజానికి మార్గదర్శకంగా ఉంటారని పేర్కొన్నారు. గిరిజన నాయకులు ఒక పిలుపు ఇవ్వగా సుదూర ప్రాంతాల నుంచి చిన్నరాముడు ఇక్కడ ఉన్న వారి కష్టాలను గుర్తించాడన్నారు. గిరిజన జాతికి ఎల్లవేళల అందుబాటులో ఉండి వారి అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాజునాయక్, రవినాయక్, విజయానాయక్, మల్లేష్‌నాయక్, శంకర్‌నాయక్, రామునాయక్, స్వామినాయక్, రామచంద్రనాయక్, మాతృనాయక్, పటాన్‌నాయక్, విక్రంనాయక్, సురేష్‌నాయక్ తదిరులు పాల్గొన్నారు.

పక్షవాతంతో బాధపడుతున్న మలిగెలి మణిక్యమ్మ పింఛన్ అందజేత

దేవనకొండ సెప్టెంబరు 4 ప్రభాతవార్త : దేవనకొండ మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామానికి చెందిన మలిగెలి మణిక్యమ్మ గత కొంది రోజుల నుండి పక్షవాతంతో బాధపడుతూ కర్నూలు ప్రభుత్వం హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న ఆదివారం కర్నూలు ప్రభుత్వం ఆసుపత్రికు వెళ్లి పింఛన్ వాలంటీర్ పులి సురేష్ అందజేశారు. ఆసుపత్రిలో ఉన్న తెన్నేకల్ గ్రామానికి చెందిన మలిగెలి మణిక్యమ్మ పక్షవాతంతో బాధపడుతున్న ఆమెకు చెదోడుగా జగనన్న పింఛన్ అందించడం పట్ల శాభష్ వాలంటీర్ అని పులి సురేష్‌ను గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయినీగా ఎంపికైన ఉపాధ్యాయినీ

వెల్దుర్తి, సెప్టెంబర్4, ప్రభాతవార్త : మండల కేంద్రమైన వెల్దుర్తి కెజిబివి పాఠశాలలో గణితం ఉపాధ్యాయినీగా పనిచేస్తున్న ఎం.వాసవి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయినీ అవార్డుకు ఎంపికైనట్లు పాఠశాల ఎస్ఓ షాకీరాబేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్. సర్వేపల్లి రాధాక్రిష్ణ గారి జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్5వ తేదిన ఎంపిక కాబడిన ఉత్తమ ఉపాధ్యాయులకు కర్నూలు జిల్లాపరిషత్ మీటింగ్ హాల్‌లో జిల్లాకలెక్టర్ కర్నూలు వారిచే అవార్డు ప్రధానం ఉంటుందన్నారు. తమ పాఠశాల ఉపాధ్యాయినీ ఎంపిక కావడం పట్ల చాలా ఆనందంగా ఉందన్నారు. ఆ ఉపాధ్యాయినీకి ఎస్ఓతో పాటు పాఠశాల ఉపాధ్యాయులంతా శుభాకాంక్షలు తెలిపారు.

చెస్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఆర్డీవో

పత్తికొండ, సెప్టెంబర్4, ప్రభాతవార్త: పత్తికొండ పట్టణంలో స్థానిక ఎస్టీయు కార్యాలయంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉపాధ్యాయుకు చెస్ టోర్నమెంట్‌ను పత్తికొండ ఆర్డీవో మోహన్‌దాస్ ప్రారంభించారు. ఈ పోటీల్లో దాదాపు 22మంది 16బ్యాచ్‌లుగా ఏర్పడి ఈ చెస్ పోటీల్లో పాల్గొనడం జరిగింది. ఈ చెస్ పోటీలను ఉద్దేశించి ఆర్డీవో మోహన్‌దాస్, ఎస్టీయు నాయకులు సత్యనారాయణ, బలరాముడు, రాంమోహన్‌రెడ్డి, సుంకన్నలు, చెస్ కోచ్ వీరభద్రులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో అన్ని ఉద్యోగాలాంటివి కాదని సమాజ నిర్మాణంలో వారి పాత్ర ఎంతో కీలకమైందని విద్యార్థుల విజ్ఞానం, సామర్థ్యం, సత్ప్రవర్తన సంపాదించడానికి సహాయపడే ఉన్నతమైన వ్యక్తి ఉపాధ్యాయులన్నారు. విద్యార్థుల ఆకాంక్షల గురించి వాటి సాకారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని గురుతర బాధ్యత ఉపాధ్యాయులదన్నారు. మంచి ఉపాధ్యాయులను ఏ విద్యార్థి కూడా మరచిపోలేరన్నారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని, ఉపాధ్యాయులే రేపటి సమాజ నిర్మాతలన్నారు. ఈ చెస్ పోటీలు పోటాపోటీగా జరిగాయన్నారు. మొదటి బహుమతి వెంకట్రాముడు, రెండవ బహుమతి బలరాముడు, మూడవ బహుమతి రమేష్‌బాబు, నాల్గవ బహుమతి బాషా సాధించారన్నారు.

కవయిత్రుల సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

కర్నూలు విద్య, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః కర్నూలు జిల్లాలో జరగబోయే కవయిత్రుల సమ్మేళనం జనతా ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్వహించబోతున్నామని సరోజి నాయుడు ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా తెలిపారు. ప్రతి ఏడాది నిర్వహిస్తున్న ఈకార్యక్రమం తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, పాండిచేరి, తెలంగాణల నుంచి ప్రముఖ కవయిత్రులు నేటి తరం కవయిత్రులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమానికి కర్నూలుకు చెందిన కవయిత్రి బెన్నమ్మ అధ్యక్షతన ఈకార్యక్రమం నిర్వహించబోతున్నామన్నారు. ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్, ప్రత్యేక అతిథులుగా డా.నగరూరు, శమంతకమణి, విశిష్ట అతిథులుగా దేవులపల్లి పద్మజ, విశాఖపట్నం, సునంద ఖమ్మం, ప్రముఖ యాంకర్ శిల్పిక మోటివేటరిస్టు శ్రీమతి అనూష వినయత తదితరులు పాల్గొనబోతున్నారని ఆయన తెలిపారు. నారీమణుల శక్తివేదికగా నామకరణం చేస్తున్నామని కొత్తూరు సత్యనారాయణగుప్తా తెలిపారు.

ఉపాధ్యాయ దినోత్సవాన్ని బహిష్కరించండి

బనగానపల్లెరూరల్, సెప్టెంబర్4, ప్రభాతవార్త: ఈనెల 5వ తేది నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవాన్ని బహిష్కరించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.మాధవస్వామి పిలుపునిచ్చారు. బనగానపల్లె డివిజన్‌స్థాయి సమావేశాన్ని ఆదివారం ఏటీటీఎఫ్ కార్యాల యంలో మండలశాఖ అధ్యక్షులు వెంకటకృష్ణుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు బి.మాధవస్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయులను అనేక అవమానాలకు గురిచేస్తూ, అరెస్ట్ చేస్తూ, బైండోవర్ కేసులు పెడుతూ శాంతియుతంగా నిరసన చేయడానికి అనుమతి ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురిచేసి ఉపాధ్యాయ దినోత్సవం రోజు మీకు సన్మానం చేస్తామంటే ఎలా సన్మానం తీసుకోవాలని ఆయన ప్రశ్నించారు. సన్మానాలు, సత్కారాలు మాకు వద్దంటూ నినాదించారు. అంతేకాకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు రావాల్సిన కరువుభత్యం, సంపాదిత సెలవుల నగదు, పీఎఫ్‌లో దాచుకున్న డబ్బు, ఇతర అన్ని ఆర్థికపరమైన అంశాలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ అధ్యక్షులు ఎం.మధుసూదన్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు లింగమయ్య, మండల ప్రధాన కార్యదర్శి సుంకన్న, ఉపాధ్యాయులు రాజునాయక్, కె.రమేష్, ఎం.రమేష్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ దినోత్సవ సన్మానాలు బహిస్కరించండి

కర్నూలు విద్య, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సెప్టెంబర్ 5న ఉపాధ్యాయుల దినోత్సవం పురష్కరించుకొని జిలా స్థాయిలోను రాష్ట్రస్థాయిలోను ప్రభుత్వంచే ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నిక కాబడిన వారికి అధికారులచే సన్మానం చేయు కార్యక్రమాన్ని బహిష్కరించాలని ఎపీటిఎఫ్ కర్నూలు జిల్లా పక్షాన పిలుపునివ్వడం జరిగింది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు డా.సర్వేపల్లి రాధకృష్ణ జయంతిని పురష్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకోవాలని, సీనియర్ ఉపాధ్యాయులను పాఠశాల స్థాయిలో సన్మానించుకొని గౌరవించాలని ఎపీటిఎఫ్ కర్నూలు జిల్లాశాఖ ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం రంగన్న, బి నాగరాజులు పాల్గొన్నారు.

7వ తేదీలోపు ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలి

దేవనకొండ సెప్టెంబరు 4 ప్రభాతవార్త : 2019 సంవత్సరం జనవరి 31వ తేదీలోపు పట్టదారు పాస్ పుస్తకం ఉండి పీఎం కిసాన్ వస్తున్న రైతులందరు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోకపోతే తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలిపారు. ఈ కేవైసి చేయించుకోకపోతే పీయం కిసాన్ డబ్బులు పడవని అన్నారు. కావున మండలంలోని ఈకేవైసి చేయించుకోని రైతులు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ఏదైనా ఆండ్రాయిడ్ ఫాన్‌లో పీఎం కిసాన్ లింకు ద్వారా ఈ కేవైసి చేసుకోవచ్చున్నారు.

దళితుల వినాయక విగ్రహ నిమజ్జనానికి.. అడ్డు చెప్పే ఆధిపత్యవర్గాలపై చర్యలు తీసుకోవాలి

- ఆధిపత్య వర్గాలకు ఒత్తాసు పలికే పోలీసులను సస్పెండ్ చేయాలి

ఆదోనిరూరల్, సెప్టెంబర్04, ప్రభాతవార్త ; ఆదోని మండలం సంతెకూడ్లూరు గ్రామంలో ఆదివారం జరుగుతున్న వినాయక నిమజ్జనం సందర్భంగా గ్రామంలోని దళితులు ఏర్పాటు చేసుకున్న గణపతిని గ్రామంలోని అందరితో పాటు వీధుల్లో నిమజ్జనంకు తీసుకెళ్లడాన్ని ఆధిపత్య వర్గాలు అడ్డగిస్తున్నారని, అడ్డగిస్తున్న ఆధిపత్య వర్గాలపై ఎస్సీ, ఎస్టీ కేసును నమోదు చేసి అరెస్టు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.ఆనంద్‌బాబు, జిల్లా సహాయ కార్యదర్శి బి.తిక్కప్ప డిమాండ్ చేశారు. నిమజ్జన భద్రత కోసం వెళ్లిన పోలీసులు కూడా గ్రామపెద్దలు ఒప్పుకుంటేనే అందరి విగ్రహాలతో పాటు వీధుల్లో తీసుకెళ్లండని లేకపోతే మీ ఇళ్లకు వెనకున్న కుంటలో వేసేయండి అనడం, పోలీసులు కూడా దళితులని అంటరానితనాన్ని భరించండి అని చెప్పడమేనన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు జోక్యం చేసుకుని ఆధిపత్యవర్గాల నుంచి దళితులకు రక్షణ కల్పించి, దళితులు ఏర్పాటు చేసుకున్న వినాయకుడిని కూడా అందరితో పాటు సమానంగా నిమజ్జనానికి తరలించాలని వారు కోరారు. ఇప్పటికైనా దళితులు గురవుతున్న వివక్షతపై పోలీసు, ఉన్నతాధికారులు దృష్టి పెట్టి నిర్మూలించాలని డిమాండ్ చేశారు.

ఓటరు కార్డుకు ఆధార్ లింక్ చేసుకోవాలి

పత్తికొండ, సెప్టెంబర్4, ప్రభాతవార్త: ఓటర్ కార్డును ఆధార్‌తో లింక్ చేసుకోవాలని ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ఎల్లప్ప తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి ఓటరు ఆధార్‌తో లింక్ చేసుకోవాలని దీనికి బూత్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో అన్ని బూత్‌లకు ఏర్పాటుచేసి మహిళా పోలీసులు, సచివాలయ ఉద్యోగస్తులు అందరు కలిసి ప్రతి ఓటరు ఆధార్‌కార్డుతో లింక్ చేసుకోవాలని వారికరి సూచించారు. ఎక్కడైనా డబుల్ ఓటర్లు ఉంటే ఆధార్ లింకు ద్వారా అరికట్టవచ్చని ఆయన తెలియజేశారు. ఈ బూత్‌ల వల్ల సక్రమంగా పనిచేయాలని ఆయన సూచించారు. బూత్ లెవల్ కమిటీ సభ్యులు రాధమ్మ, తలారి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల కోసం న్యాయస్థానంలో పోరాడుతాం

నంద్యాల హాస్పటల్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః నంద్యాల జిల్లా పరిధిలోని పిన్నాపురం గ్రామంలో రైతుల నుంచి భూసేకరణ చేసిన విషయంలో చట్టం ప్రకారం న్యాయమైన పరిహారంచెల్లించాలని సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు రామాంజనేయులు ఐఎఎల్ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఆర్ రాముడులు డిమాండ్ చేశారు. ఆదివారం నంద్యాల జిల్లా సిపిఐ కార్యాలయంలో శ్రీనివాసులు, బాబాఫకృద్దిన్ అధ్యక్షతన సదస్సు నిర్వహించడం జరిగింది. దాదాపు 30 మంది న్యాయవాదులు హాజరయ్యారు. పిన్నాపురంలో రైతులకు జరుగుతున్న అన్యాయంపై భవిష్యత్తు పోరాటంపై చర్చించి వారికి న్యాయవాదులు అండగా ఉంటామని పేర్కొన్నారు. గ్రామంలో దాదాపు 600 కుటుంబాలున్నాయి. 3 వేలకు పైగా జనాభా ఉంది. 150 కుటుంబాలు గొర్రెలు కాచుకుంటూ జీవనం సాగిస్తున్నారు. చాలమూల గ్రామం కావడంతో 6 వేల ఎకరాల భూమిని సోలార్ విద్యుత్ కోసం, జల విద్యుత్ కోసం భూసేకరణ చేశారు. అక్కడ రాజకీయ నాయకులు, అధికారులు గ్రామ ప్రజలను భయపెట్టి బలవంతంగా భూములు లాక్కొని సరైన నష్టపరిహారం ఇవ్వలేదు. కొంతమంది రైతులు బినామీ రైతుల పేర్లు నమోదుచేయించుకొని వారికి అధిక నష్టపరిహారం ఇచ్చారనే అరోపణలున్నాయి. ఈనెల 11న గ్రామాన్ని సందర్శించి రైతులకు నైతిక మద్దతు ఇస్తామని వారికి రావాల్సిన నష్టపరిహారం కోసం న్యాయపోరాటం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు రంగనాయుడు, సుంకయ్య, పుల్లయ్య, సయ్యద్ అమీర్, రాంప్రసాద్, డా.జి.మద్దిలేటి స్వామి, శివరామకృష్ణ, శ్రీరాములు, రవిమోహన్, జనార్థన్, పి వెంకటేశ్వర్లు, తిరుపాలు, కె శ్రీనివాసులు, ఎం వెంకటేశ్వర్లు, భార్గవ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా న్యాయవాద పోరాట కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా హైకోర్టు న్యాయవాది నరసింహులు, అధ్యక్షులుగా ఆర్ రాములును ఎన్నుకున్నారు.

వృద్ధ పూజారికి స్వచ్ఛందసంస్థ చేయూత

-10 నెలలుగా ప్రతి నెల కొంత నగదును అందిస్తున్న వైనం...

వెల్దుర్తి, సెప్టెంబర్4, ప్రభాతవార్త : ఒకే ఇంట్లో ఇద్దరికి ఫించన్ ఇవ్వరనే కారణంగా తమ ఫించన్‌ను ప్రభుత్వం తీసేసిందని మండలంలోని రామళ్లకోట గ్రామానికి చెందిన 93 సంవత్సరాల వృద్ధ పూజారి దుగ్గిశాంతయ్య గ్రామస్తుల ముందు ఆవేదన చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వెల్దుర్తికి చెందిన హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం హరిసింహానాయుడు ప్రతి నెల తనకు తెలిసిన వారికి చెప్పి, తన వంతుగా కొంత నగదును వారితో కలిపి గ్రామానికి వెళ్లి పూజారికి ఇస్తున్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆదివారం ఆయన సంఘ సేవకులతో కలిసి గ్రామానికి వెళ్లి అతనికి కొంతనగదును ఆర్థిక ఇబ్బందులు తీర్చుకు నేందుకు అందించారు. ఈ సందర్భంగా హరిసింహానాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అతని దీనస్థితిని చూసి ఫించన్‌ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సంఘసేవకులు ఆ వృద్ధునికి ఆపన్న హస్తం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందసంస్థ సభ్యులు వాల్మీకిరాము, రామానాయుడు, నాగప్ప, మహే ంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదల బియ్యం.. డీలర్ల రాజ్యాం

- 10 కేజీలా బియ్యనికి..2 కిలోల డబ్బా
- నష్టాపోతున్న.. నిరుపేద జనం
- పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం

నందవరం సెప్టెంబర్ 04 ప్రభాతవార్త : ఆహార భద్రతలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెల్లరేషన్ కార్డుదారులకు చౌకధాన్యపు డిపోల ద్వారా ప్రతి నిరుపేదల ఇంటింటికి రేషన్ అంటూ బియాన్ని సరఫరా చేస్తోంది. ఇక కేంద్ర ప్రభుత్వం కరోనా కారణంగా ఏ ఒక్కరు కూడా పస్తులతో ఉండకూడదనే సంకల్పంతో రా ష్ట్రవాటాకు అదనంగా ప్రతి వ్యక్తికి బియ్యాన్ని అందిస్తోంది.. దిన్ని అసరాగా తీసుకున్నా అక్రమ దారులు బియాన్ని లక్షలు కురిపించిన ఆదాయ మార్గంగా మలుచుకుంటూన్నారు.. గ్రామ గ్రామాల్లో ఈ బియ్యం దందా అధికార పార్టీ డీలర్ల చేతిలో నిత్యకృత్యంగా.. పచ్చతోరణంగా సాగుతోంది.. వివరాల్లోకేళ్తే మండల కేంద్రమైనా నందవరంలో పేదల బియ్యాన్ని అడ్డుఅదుపు లేకుండా షాప్‌నెంబర్ నాలుగులో డీలర్లు ఇష్టారాజ్యంగా మార్చుకుంటున్నారు.. ఈ షాప్‌కు 430 తెల్లారేషన్‌కార్డు ఉన్నాయి.. అందులో ఒక రేషన్‌కార్డులో ముగ్గురి వ్యక్తులకు 15 కిలోలు బియ్యం ఇవ్వల్సిన డీలర్లు 10 కిలోల బియ్యనికి 2 కిలోల డబ్బాను పేట్టి.మిగతా 5 కిలోల బియ్యనికి 2 కిలోల డబ్బాతో తూకం వేయుచున్నారు.. అంటే ఒకరేషన్ డీలర్ సూమారు ఒక నెలకు 5వందల నుండి6వందల కిలోల నిరుపేదలకు అందించే బియ్యాన్ని అక్రమంగా దోచేస్తున్నారు.. రేషన్ దుఖాణంలో డబ్బా పేట్టిన విషయాన్ని ఇదిఏమి అని లబ్దిదారులు డీలర్లను అడిగితే ప్రతినెల మేము రెవిన్యూఅధికారులు వాటా ఇవ్వలని అందుకే మేము 2 కిలోల డబ్బాను

పేడతాం...నీవు గట్టిగా అడాగితే నీకు బియ్యం ఇచ్చేదే లేదు నీకిష్టమొచ్చిన చోట చెప్పుకోపో అంటూ సమదానం ఇస్తూన్నారు అధికార పార్టీకి చెందిన డీలర్లు.. లబ్దిదారులకు ఇస్తున్న నిరుపేదజనం బియ్యాన్ని నోక్కేస్తున్న విషయాన్ని రెవిన్యూ అధికారులు దృష్టికి తీసుకేళ్ళినా ప్రయోజనం లేక పోయిందని బాదితులు వార్త ప్రథినిది ఎదుట వాపోయారు.. తూకాల్లో నష్టపోతున్న నిరుపేద జనం ఎవరికి చేప్పాలో తెలియకు తమలోతామే కుములుతున్నారు.. ఏదిఏమైనప్పటికి రెవిన్యూ అధికారులు పర్యవేక్షంచక పోవడమే డీలర్ల అవినీతికి అడ్డులేకుండా పోతుంది.. ప్రభుత్వంలో అన్ని చట్టాలు ఉన్నా నందవరంలో ఉన్నా డీలర్లు మాత్రం ప్రభుత్వచట్టాలను..తమచుట్టాలుగా మార్చుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూన్నారు..ఇప్పటికైనా నిరుపేదల బియాన్ని దోచుకుంటున్ని డీలర్లకు ప్రభుత్వఅధికారులు ముక్కుపుడక వేయాలని నిరుపేద జనం కోరుచున్నారు..

ప్రభుత్వ సర్వజన వైద్యశాలను.. సందర్శించిన ఎమ్మెల్యే హాఫిజ్

కర్నూలు న్యూసిటి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కుక్కల దాడిలో గాయపడిన కర్నూలు వన్‌టౌన్ వీధులను చెందిన చిన్నారులను కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్ పరామర్శించారు. చిత్తారి వీధి వన్‌టౌన్ కర్నూలు, చిన్నారి జైనాబ్ చిత్తారి వీధి వన్‌టౌన్ వారికి అందుతున్న ట్రీట్‌మెంట్ గురించి ఆరాతీశారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని అసుపత్రి డిఎం అండ్‌ఈ అండ్ సూపరింటెండెంట్ డా.నరేంద్రనాథ్‌రెడ్డికి సూచించారు. అడిషనల్ డిఎంఈ అండ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ శాసన సభ్యులు ఇచ్చిన సూచన మేరకు కర్నూలు చిన్న పిల్లలకు డాగ్ బైట్ కేసులను సర్జీరీ వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ప్లాస్టిక్ సర్జరీ డిపార్టుమెంట్ వైద్యులకు అదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. వైద్యశాలలో క్యాజువాలిటి అత్యవసర విభాగం త్వరలో ప్రక్షాళన చేస్తానని తెలిపారు. త్వరలో ఆర్‌ఎంఓని కూడ క్యాజువాలిటి పర్యవేక్షించడానికి నియమిస్తున్నట్లు తెలిపారు. క్యాజువాలిటిలోని ఎమర్జేన్సీ కేసెస్ చూడడానికి మెడికల్ అఫసర్ కూడ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అసుపత్రి డిప్యూటి సూపరింటెండెంట్ డా.సి ప్రభాకర్‌రెడ్డి, ఎఆర్‌ఎంఓ డా.వసుధ, నోడల్ అఫీసర్, అసుపత్రి అడ్మి స్ట్రేటివ్ డా.శివబాల నగంజన్, డా.కిరణ్, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని దయవలన సుఖసంతోషాలతో ఉండాలి

నందికొట్కూరు,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త: అందరి విఘ్నునలు తొలగించే ఆ విఘ్నేశ్వరుని దయవలన ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాని నియోజకవర్గం ఎమ్మేల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. ఆదివారం గణేష్ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిమజ్జన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతు ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాల ఆనందంగా ఉందని అందరు సామరస్యంగా జరుపుకునే వినాయక ఉత్సవాలు 40 ఏళ్ళుగా జరగడం హర్షణీయమ న్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసిన వారికి ఎమ్మేల్యే మెమోంట్ అందజేసి సన్మానించారు. అనంతరం వినాయక విగ్రహాల వద్ద టెంకాయలు కొట్టి ప్రారంభించారు. ఉత్సాహంగా రంగులు కొట్టుకొని డ్యాన్ చేస్తున్న వారితో కలిసి ఎమ్మేల్యే డ్యాన్స్, స్టెప్పులు వేసి వారిని ఉత్సాహ పరిచారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహాకులు ఎమ్మేల్యే ధుశ్శాలువ కప్పి మెమోంట: అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహాకులు పాల్గొన్నారు.

అశేష జనవాహిని మధ్య.. నిమజ్జనానికి తరలిన వినాయకులు

నందికొట్కూరు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త: వినాయక చవితి పండుగను పురస్కారించుకొని అయిదు రోజుల పాటు విశేష పూజలు అందుకున్న బొజ్జగణ పయ్యలు అశేష భక్తజనుల మధ్య నిమజ్జనానికి తరలివెళ్ళారు. ఆదివారం పట్టణంలో మండపాలలో కోలువుదీరిన 60 వినాయక విగ్రహాలు నిర్వాహాకలు సాంప్రదాయ బద్దంగా పూజలు చేసి భక్తులకు అన్నదానం అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారు పురవీధుల ఊరేగింపుగా భక్తులకు దర్శనమిస్తూ బయలుదేరారు. జూపాడుబంగ్లా కేసి కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన ఘాట్ల వద్ద నిమజ్జనం చేశారు. ఊరేగింపు సంధర్భంగా ఎలాంటి అవాంచనీయ సంగటనలు చోటు చేసుకోకుండ సి.ఐ.లు సుధాకర్‌రెడ్డి, ఓబులేష్, ఎస్సైలు కె.వి.బి.వెంకటరెడ్డి, గట్టి భందోబస్తు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కమిటీ నిర్వాహాకులు అలువాల బాలయ్య, శ్రీకాంత్,శ్రీకాంత్‌గౌడ్, కె.శివప్రసాద్, బి.శ్రీదర్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

జూపాడుబంగ్లా, సెప్టంబర్ 4, ప్రభాతవార్త : వినాయకుడి నిమజ్జనం ఊరేగింపు ఆదివారం భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా నిర్వహించారు. నందికొట్కూరు పట్టణంలో ఏర్పాటు చేసిన సుమారు 70 వినాయక విగ్రహాల ఊరేగింపుగా పురవీధుల్లో తిరిగి పటేల్ సెంటర్ మీదుగా జూపాడుబంగ్లాలో నిమజ్జనం చేయడానికి తీసుకు వచ్చారు. ఊరేగింపులో ముందుగా వచ్చిన విగ్రహాలను వెంటనే నిమజ్జనం కోసం పంపిస్తూ ఇబ్బంది లేకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. నందికొట్కూరు నుంచి తరలివచ్చిన గణపయ్య విగ్రహాలు కెసి కెనాల్‌లో రాత్రి 10 గంటల వరకు నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకట సుబ్బయ్య పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

వేడుకగా వినాయక నిమజ్జనం..

- నిమజ్జనానికి వర్షం అవాంతరం

బనగానపల్లెరూరల్, సెప్టెంబర్4, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణం వినాయక నిమజ్జన కార్యక్రమం ఆదివారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. పట్టణంలో సుమారు 50 వినాయక విగ్రహాలను ఉత్సవ కమిటీల వారు నిలిపారు.ఆదివారం ఉదయం వినాయక మండపాల వద్ద కోలాహలం చోటు చేసుకుంది.వివిధ ప్రాంతాలలో రంగులు జల్లుకుని ఆనందాన్ని పంచుకున్నారు. వినాయకులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.వినాయకులను ప్రత్యేక వాహనాల పై నిలిపి నిమజ్జనానికి తరలించారు.ఈ వేడుకగా చూడముచ్చటగా నిర్వహించారు.పట్టణంలోని ప్రధాన వీధుల గుండా అవుకు మెట్ట వరకు ఊరేగింపు చేయడం తిరిగి కైప చెవురు వద్ద ఏర్పాటుచేసిన వినాయక ఘాట్ వద్ద నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తుంది.ఈ పద్ధతిని ఈసారి కూడా కొనసాగించారు.వినాయక నిమజ జ్జన ఊరేగింపు కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక,సంగీత ప్రదర్శనలు నిర్వహించారు. నిమజ్జన కార్ యక్రమాన్ని తిలకించేందుకు పట్టణ ప్రజలే కాకుండా గ్రామీణ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి వీక్షించారు.పట్టణంలోని పెండేకంటినగర్, గ్రౌండ్,కూరగాయల మార్కెట్,కరెంట్ ఆఫీస్ ఏరియా,పాత శివాలయం దగ్గర,మండల ఆఫీస్ దగ్గర తదితర చోట్ల నిలిపి వినాయకుల వద్ద ఎక్కువ సందడి చోటు చేసుకుంది.అన్ని మండపాల వినాయకుల వద్ద నిర్వాహకులు ఉదయం నుంచి టిఫిన్,మధ్యాహ్నం భోజనాలను ఏర్పాటు చేశారు.భోజనాల అనంతరం వినాయకులను ప్రత్యేక వాహనాలలో ఉంచి పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు.అయితే సాయంత్రం 4గంటల నుండి 7 గంటల వరకు బనగానపల్లెలో భారీ వర్షం కురిసింది.గాలులతో కూడిన ఈ వర్షానికి వినాయక నిమజ్జనానికి అవాంతరం ఏర్పడింది.కొందరు నిర్వాహకులు కొద్దిసేపు ఆపివేసినా వర్షం తగ్గక పోవడంతో జోరువానలోనే వినాయకులను సందడితో నిమజ్జనానికి తరలించారు.భక్తులు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని కొనసాగించారు.వినాయక నిమజ్జన కార్యక్రమం వర్షం కారణంగా జాప్యం కారణంగా 8గంటల వరకు పట్టణంలో వినాయక కార్యక్రమం కొనసాగింది. వినాయక చవితి నుండి ఐదు రోజులపాటు వినాయకులకు ఉదయం,సాయంత్రం పూజలు నిర్వహించి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకునేలా కార్యక్రమాలను నిర్వహించారు.బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐలు పి.రామిరెడ్డి, శంకర్‌నాయక్,నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డిల పర్యవేక్షణలో పోలీస్ ఇబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.కైప చెరువు వద్ద ఏర్పాటుచేసిన వినాయక ఘాట్ వద్ద కూడా పోలీసులు బందోబస్తు నిర్వహించి తోపులాటలు లేకుండా వరుస క్రమంలో విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహింపజేశారు.

ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు

-పూజలు చేసి ప్రారంభించిన యంయల్ఎ

కోవెలకుంట్ల,సెప్టెంబరు 4,ప్రభాతవార్త : పట్టనంలో అంగాంగ వైభవముగా వినాయక నిమజ్జన కార్యక్రమము నిర్వహించారు. అదివారము సాయంత్రము 4గంటలకు స్థానిక పాండురంగ స్వామి దేవాలయం,అలాగే పారిశ్రామికవేత్త పట్టణ ఉపసర్పంచు జిసిఅర్ సూర్యనారాయణరెడ్డి ఇంటి సమీపములో ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద యంయల్ఎ కాటసానిరామిరెడ్డి పూజలు చేశారు అనంతరము బారీ బందో బస్తు మద్య బారీ లౌటింగ్ డిజే మద్య విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.ఈసందర్భముగా యంయల్ఎ మాట్లాడుతూ హిందూ సాంప్రదాయ ప్రకారము ఎందరు దేవుళ్లు ఉన్నప మొదటి పూజ చేసేది విఘ్నేశ్వరుడికి కాబట్టి ఈపండుగ హిందువులకు ఎంతెగొప్పదని చెప్పారు.అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో 5 రోజుల పాటు పూజలు చేసిన అనంతరము విగ్రహాలను నిమజ్జనానికి తరలించారని చెప్పారు. ఈకార్యక్రమంలో వైసిపి అదికార ప్రతి కర్రహర్షవర్ధనరెడ్డి ఉపసర్పంచుసూర్యనారాయణరెడ్డి, మార్కెట్ యాడు చైర్మన్ బివి.నాగరాజ్జునరెడ్డి, చిక్కేపల్లి.ప్రసాదరెడ్డి వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పాము కాటుకు వ్యక్తి మృతి

ప్యాపిలి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త : మండలంలోని ఏనుగమర్రి గ్రామ సమీపంలోని రోడ్డుపై పాముకాటు వేయడంతో అదే గ్రామానికి చెందిన బలిజ అరిగల రమణయ్య (42) అనే వ్యక్తి మృతిచెందారు. పొలంపనులు ముగించుకుని బాగా చీకటి పడ్డ తర్వాత శనివారం రాత్రి ఇంటికి వస్తుండగా మార్గమద్యలోని మెట్టుపల్లి రోడ్డుపై రమణయ్య కాలికి పాము కాటువేసింది. కాటువేసిన సమయంలో ఒక్కసారిగా భయానికి గురై ఎగిరి కిందపడ్డాడు. ఈ సమయంలో తలకు బలమైన గాయంకూడా అయ్యింది. చికిత్స కోసం మోటార్‌బైక్‌పై దోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించినప్పటికి ఫలితం లేకుండా పోయింది. అప్పటికే పాము కాటు విషంతో రక్తం గడ్డకట్టిపోవడంతో రమణయ్య మృత్యువొడి చేరాడు. ఆదివారం ఉదయం మృతునికి పోస్ ్టమార్టం నిర్వహించారు. మృతునికి ఏనుగమర్రిలో భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రమణయ్యకు గ్రామంలో పొలంతోపాటు దోన్ పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాల స్కూల్ బస్‌కు డ్రైవర్‌గాకూడా విదులను నిర్వహిస్తునా న్నారు. కుటుంబభారాన్ని మోసేవ్యక్తి ఒక్కసారిగా పాముకాటుకు గురై మృతిచెందడంతో భార్యపిల్లల వేదనలు, బందువుల రోదనలతో దోన్ ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణం హోరెత్తింది. పోలీసులు కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు

నంద్యాల విద్య, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః రాష్ట్రంలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. రాష్ట్రంలోని పలుచోట్ల తెలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవాళ ఉత్తర దక్షిణ ద్రోణి అగ్నేయ మధ్యప్రదేశ్ నుంచి కొమోరిన్ ప్రాంతం, మరఠ్వాడ మధ్య మహారాష్ట్ర, కర్నాటక అంతటా సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తువరుకు కొనసాగుతుందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ కేంద్రం తెలిపింది. ఆంధ్ర ప్రదేశ్ యానంలో దిగువ ట్రోపోఅవరణంలో దక్షిణ, నైరుతిగాలులు విస్తాయని పేర్కొంది. అధిక వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహిరిస్తుంది.

పొలం తగాదా విషయంలో ఘర్షణ

దేవనకొండ సెప్టెంబరు 4 ప్రభాతవార్త : పొలం తగాదా విషయంలో ఘర్షణ జరిగింది.దేవనకొండ మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామానికి చెందిన ఉప్పర చిన్న దర్గయ్య అతని కుమారుడుపై అదే గ్రామానికి చెందిన పూజరి రాముడు, మాదన్నలు పొలం వద్ద రస్తా విషయంలో చిన్న దర్గయ్య అతని కుమారుడుపై దాడి చేశారు.ఈ దాడిలో తండ్రి,కుమారుడు గాయపడ్డారు.విరి పరిస్థితి విషమంగా ఉడడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

- ప్రతి ఒక్కరు ఓటర్ కార్డును ఆధార్‌తో అనుసంధానం చేసుకోండి

వెల్దుర్తి,సెప్టెంబర్4,ప్రభాతవార్త : మండలంలోని నార్లాపురం,వెల్దుర్తి పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం మండల తహశీల్దార్ పి.రాజేశ్వరి ఆకస్మిక తనిఖీ చేశారు. 206,207, 209,210,211,212,213 నెంబర్ గల పోలింగ్ స్టేషన్లు ఆమె పత్తికొండ ఎలక్షన్ డిటి ఎల్లప్పతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి,జిల్లాకలెక్టర్ పి.కోటేశ్వరరావు ఆదేశాల మేరకు స్పెషల్ క్యాంపెన్‌డేను నిర్వహించామన్నారు.ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటరుకార్డును ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఆమె బిఎల్ఓలకు పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్‌కలాం,విఆర్వోలు రామమోహన్‌రెడ్డి,ఆనంద్,బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

డోన్‌లో మెగా జాబ్ మేళ

- పది, బిటెక్ విద్యార్థులకు ఇంటరూ ్వలు
- ఈనెల 9న డిగ్రీ కాలేజీలో సెలెక్షన్‌లు

డోన్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త : డోన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీకాలేజీలో ఈనెల 9వతేదీన నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, నంద్యాల జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రతాప్‌రెడ్డిలు తెలిపారు. ఈమేరకు జాబ్‌మేళాకు సంబందించి ఛైర్మన్ ఛాంబర్‌లో రాజేష్‌తో కలిసి ఆదివారం ప్రతాప్‌రెడ్డి చర్చించారు. దాదాపు 11 పేరిన్నికగన్న కంపెనీలు ఈ మేళాకు హాజరవుతున్నాయని పదవతరగతి మొదలుకుని ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఎంబిఏ, బిటెక్, బిఫార్యసీ, ఎం ఫార్మసీ, ఐటిఐ తదితర విద్యార్హతలున్న నిరుద్యోగ యువకులు ఈ జాబ్‌మేళకు హాజరుకావచ్చన్నారు. నెలకు పదివేల మొదలుకుని 30వేల వరకు వేతనం ఉంటుందని ఏ ఉద్యోగానికి ఎంత వేతనం, ఏ అర్హతలవారు అర్హులు, ఏఏ కంపెనీలు ఆహానిస్తున్నాయి, ఉద్యోగం ఎక్కడ చేయాల్సి వుంటుంది తదితర అంశాలను పొందుపరుస్తూ ఒక కరపత్రాన్నికూడా వారు విడుదల చేసారు. ఈమేరకు ముందుగానేకూడా ఎపిఎస్ఎస్‌డిసి.ఇన్ పోర్టల్‌లో వివరాలను రిజిస్టర్ చేసుకోవచ్చని నేరుగాకూడా ఈనెల 9న హాజరుకావచ్చని ఛైర్మన్ రాజేష్ తెలిపారు.

మహానందీశ్వరుని సన్నిధిలో.. సరస్వతీ శిశుమందిర్ విద్యాలయాల అధ్యక్షులు

మహానంది, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం సరస్వతీ శిశుమందిర్ విద్యాలయాల అంతర్జాతీయ అధ్యక్షులు రామకృష్ణ వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారులు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకొని ఆలయంలో ప్రతే ్యక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉభయ తెలుగురాష్ట్రాల కార్యదర్శి ఓంకార నరసింహారావు, కన్న భాస్కర్‌రావు, రాష్ట్రకార్యదర్శి గడ్డం రామకృష్ణరెడ్డి, ఆలయ పండితులు రవిశంకర్ అవధాని, ఆలయ ఇన్‌స్పెక్టర్ శశిధర్‌రెడ్డి తదితరులున్నారు.

గంగమ్మ ఓడికి చేరిన గణనాధులు

మహానంది, సెప్టెంబర్ 4, ప్రభాతవార్తః మహానందిలోని వివిధ చోట్ల నెలకోల్పిన గణనాధులు ప్రతే ్యక పూజలందుకొని ఆదివారం సాయంత్రం గంగమ్మ ఓడికి చేరుకున్నాయి.ఐదురోజుల పాటు భక్తిశ్రద్ధలతో గణనాధునికి ప్రతే ్యక అలంకా రాలు, విశేషపూజలు, డప్పువాయిద్యాల మధ్య అశేషజనవాహిని మధ్య గంగమ్మ ఓడికి తరలించారు. మహానందికి సమీపంలోని తెలుగుగంగ కాల్వలో వినాయ కులను నిమజ్జనం చేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్‌బందోబస్తు నిర్వహించారు.

శ్రీశైలం రిజర్వాయర్ మధ్యలో.. బురుజుపై కాలం వెళ్లదీస్తున్న మర్కటం

: రెండు నెలలుగా మర్కటానికి అహారం అందిస్తున్న మత్స్యకారులు

పగిడ్యాల, సెప్టెంబరు 4,ప్రభాతవార్త : ఎక్కడ నుంచి వచ్చిందో ఏమో తెలియదు కానీ ఇటు జనవాసాలకు దూరంగా అటు అరణ్యవాసానికి దూరంగా శ్రీశైలం రిజర్వాయర్‌లోని బురుజును మర్కటం (కోతి) అవాసంగా చేసుకుని రెండు నెలలుగా జీవనం సాగిస్తుంది. మానవత్వాని చాటుతూ మత్స్యకారులు అహారం అందిస్తూ మర్కటం కాపాడేందుకు ప్రయత్నించినా సాధ్యపడటములేదు. ఈ మర్కటం అశక్తిగా కొంతమంది గమనిస్తున్న సంఘటన పగిడ్యాల మండలం నెహ్రూనగర్ సమీపంలోఉన్న శ్రీశైలం రిజర్వాయర్‌లో ఉన్న మూర్వకొండ బురుజుపై చోటుచేసుకుంది. మర్కటం రెండు నెలల నుంచి కాలం వెళ్లదీస్తుంది. ఎక్కడ నుంచి వచ్చిందో ఏమో తెలియదుకానీ కర్నూలు నుంచి తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్‌సరఫరా కోసం శ్రీశైలం రిజర్వాయర్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ టవర్‌ను మర్కటం అ శ్రయించింది. పుట్టిలో వెళ్తున్న మత్స్యకారుల కంటపడింది చూసిన వారు స్పందించి అహారంలేక నకనకలాడుతున్న మర్కటంకు అహారం అందించి పుట్టిలో ఎక్కించుకుని వడ్డుకు తరలించేందుకు ప్రయత్నించారు.ఈ నేపథ్యంలో భయంతో శ్రీశైలం రిజర్వాయర్ నీటిలో దుంకింది. నీటిలో ఈదుకుంటూ మర్కటం మూర్వకొండ బురుజులను అశ్రయించింది. అక్కడి నుంచి వెళ్లేందుకు కిలోమీటర్ల దూరం శ్రీశైలం రిజర్వాయర్ నీరు వుండటంతో వడ్డుకు చేరడానికి సాహసించలేక అక్కడే వుండిపోయి రెండు నెలలుగా కాలం వెళ్లదీస్తుంది. దీనిపరిస్థితిని చూసి చలించిపోయిన మత్స్య కారులు వడ్డుకు చేర్చేందుకు ప్రయత్నించినా ఫలితంలేక అహారం అందిస్తూ తమ మానవత్వాన్ని చాటుకోవడం అభినందనీయం. జంతుప్రేమికులు స్పందించి ఎలాగైనా వంటరిగా కాలం వెళ్తదీస్తున్న మొగ మర్కటం పట్టుకుని వడ్డుకు చేర్చవలసిన అవసరంఎంతైనా వుంది.

గురుపూజోత్సవంకు గురువులు దూరం దూరం..

- ఖరాఖండిగా చెపుతున్న కొంతమంది ఉపాధ్యాయ సంఘాల నేతలు..
- గతంలో విద్యార్థులు ఫస్ట్..గురువులు లాస్ట్.. - ప్రస్తుతం అదీ కాస్తా సీన్ రివర్స్..

కోసిగి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త : ఉపాధ్యాయుల ఫెషియల్ అటెండెన్సును ప్రభుత్వం తప్పనిసరి చేయడంతో బాలామంది ఉపాధ్యాయులకు అది మింగుడుపడటం లేదని, ఫలితంగా కొంత మంది ఉపాధ్యాయ సంఘాల నేతలు గురుపూజోత్సవానికి దూరం దూరంగా ఉంటామని బహిరంగ ప్రకటన చేసారు.. లక్షలకు లక్షలు జీతాలు తీసుకుని విద్యాలయాలకు ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా హాజరు కాకుండా అయినట్లు అటెండెన్సు రిజిస్టర్‌లో మరుసటి రోజు నమోదు చేసుకోవడానికి అలవాటుపడిన ఉపాధ్యాయులు ప్రస్తుతం ప్రభుత్వం విధించిన వ్యక్తిగత హాజరుకు వ్యతిరేకిస్తున్నారు.. ప్రతి సంవత్సరం సెప్టెంబరు 5వ తేదీనాడు జరిగే ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకునే సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని ఈ ఏడాది బహిష్కరిస్తున్నట్లు కొన్ని ఉపాధ్యాయ వర్గాలు తెలుపుతున్నాయి.. ఇప్పటి వరకు లక్షలాది రూపాయల జీతాలు తీసుకుంటూ ప్రతిరోజు ఆయా పాఠశాలలకు విద్యార్థులలే ముందుగా అటెండ్ అవుతారని ఉపాధ్యాయులు కొంతమంది 11 గంటలైన రాకుండా ఉంటున్నారని ప్రభుత్వం గుర్తించి, అమలు చేసిన ఉపాధ్యాయుల ఫెషియల్ అటెండెన్సు పట్ల పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ఉపాధ్యాయుల సర్వీసులో ఎప్పుడు టైంకు రానీ కొంతమంది ఉపాధ్యాయులు ప్రభుత్వం వ్యక్తిగత హాజరు విధించడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. తమ ఉపాధ్యాయులకు కొంతమంది అండ్రాయ్డ్ ఫోన్లు ఉండటం లేదని, తమ ఫోన్లలో నెలసరి బ్యాలెన్సుల సదుపాయం కూడా ఉండటం లేదని పలు ప్రాంతాల్లో సిగ్నల్స్ అందటం లేదని వారు తెలుపుతున్నారు. మూడు రోజులు లేట్‌గా 9 గంటలు దాటి విధులకు హాజరైన ఉపాధ్యాయులకు వారికి ఒకరోజు సెలవు దినంగా పరిగనిస్తారు.. తిరిగి తమ విధుల నుండి బయటకు వెళ్లేలప్పుడు కూడా ఈ యాప్ ద్వారానే నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.. ప్రభుత్వం ఉపాధ్యాయులను ఈ విధంగా శిక్షించడం గతంలో ఏ ప్రభుత్వం చేయలేదని ఉపాధ్యాయుల సంఘాల న